APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 127 | సెప్టెంబర్ 26 శనివారం 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

## ఉద్యోగం తొలగించినందుకు రూ.9,637 కోట్ల పరిహారం డిమాండ్ చేసిన మహిళా ఇంజినీర్

సౌనా (ఆవిరి గది)లో నిద్రించినందుకు ఓ మహిళా ఇంజినీర్‌ను గిట్‌పాడ్ అనే కంపెనీ ఉద్యోగం నుంచి తొలగించింది. అయితే ఈ నిర్ణయమే ఆ కంపెనీకి తలనొప్పిగా మారింది. గిటపాట్ కంపెనీలో షానన్ బర్న్స్ అనే మహిళ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేసేవారు. అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజార్డర్ ( ఏడీహెచ్‌డీ) అనే రుగ్మతతో బాధపడుతున్న ఆమె.. వర్క్ ట్రిప్‌లో భాగంగా 2023 ఏప్రిల్‌లో ఆస్ట్రియా వెళ్లారు. అయితే ఓ రాత్రి మద్యం సేవించిన షానన్ బర్న్స్ తన రూమ్ కీని మర్చిపోయారు. దీంతో ఆమె రాత్రంతా సౌనాలోనే నిద్రించారు. ట్రిప్ ముగిసిన తరువాత జూన్ 2023లో షానన్ బర్న్స్‌ను ఉద్యోగం నుంచి గిట్‌పాడ్ సీఈఓ తొలగించారు. వృత్తిపరమైన బాధ్యత లేనందున తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన వివరించారు. దీన్ని సవాలు చేస్తూ షానన్ బర్న్స్ బర్మింగ్‌హోమ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. తనకు ఏడీహెచ్‌డీ ఉందని, దీనివల్లే ఏకాగ్రత కోల్పోయానని ఆమె పేర్కొన్నారు. అన్నీ పరిశీలించిన ట్రిబ్యునల్.. వైకల్యాలకు సంబంధించిన కారణాలను పరిగణనలోకి తీసుకుని షానన్ బర్న్స్‌ను ఉద్యోగం నుంచి తప్పించారని తీర్పునిచ్చింది. బాధితురాలికి సదరు కంపెనీ నష్టపరిహారం చెల్లించాలని వెల్లడించింది. తనకు ఏకంగా రూ. 9,637 కోట్ల రూపాయల నష్టపరిహారం కావాలని షానన్ బర్న్స్ డిమాండ్ చేశారు.

## తమిళనాడు అథ్లెట్లకు సీఎం విజయ్ భారీ నజరానా

ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన తమిళనాడు అథ్లెట్లకు ఆ రాష్ట్ర సీఎం సి. జోసెఫ్ విజయ్ నగదు ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నారు. తాజాగా 4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో భారత్‌కు రజత పతకం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ టీమ్‌లో భాగమైన తమిళనాడు అథ్లెట్లు విద్య రామరాజ్, విశాల్‌లకు చెరో రూ. 50లక్షల నజరానా ప్రకటించారు. ఈ మేరకు తమిళనాడు సీఎంఓ ఎక్స్ వేదికగా అథ్లెట్లను ప్రశంసిస్తూ పోస్ట్ పెట్టింది. ఇటీవలే ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం అందించిన మహిళా క్రికెట్ జట్టులో భాగమైన యువ ప్లేయర్ జి.కమలినికి సీఎం విజయ్ రూ. 75 లక్షల నజరానా ప్రకటించిన సంగతి తెలిసిందే. ‘4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో రజత పతకం సాధించిన భారత అథ్లెట్లకు శుభాకాంక్షలు. నలుగురు సభ్యులున్న భారత మిక్స్‌డ్ రెలే జట్టులో ఇద్దరు తమిళనాడుకు చెందిన అథ్లెట్లు ఉండటం రాష్ట్ర క్రీడా రంగానికి గర్వకారణం. విద్య రామరాజ్, విశాల్‌ల ప్రతిభను గుర్తించి తమిళనాడు ప్రభుత్వం చెరో రూ. 50లక్షల చొప్పున నజరానా ఇవ్వాలని నిర్ణయించింది. వీరిద్దరూ తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ (రాణాలు)కి చెందిన ‘ఎలైట్ స్పోర్ట్స్‌పర్సన్ స్కీమ్’ కింద ఆర్థిక సాయం పొందనున్నారు. విద్య, విశాల్ సాధించిన విజయం క్రీడల్లో రాణించాలనుకునే యువతకు స్ఫూర్తినిస్తుంది. భారత్‌తో పాటు తమిళనాడుకు గర్వకారణంగా నిలిచిన వీరిద్దరూ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా’ అని సీఎం విజయ్ పేర్కొన్నారు.

# వైసీపీకి సీపీఐ స్నేహ హస్తం



ఏపీ రాజకీయాల్లో కీలక మలుపు. ఇప్పటి వరకు ఎలాంటి పొత్తులు లేకుండా పార్టీ ఆవిర్భావం నుంచి ఒంటరిగా రాజకీయం చేస్తున్న వైసీపీకి కొత్త ఆఫర్ వచ్చింది. తాజాగా సీపీఐ నేతలు మాజీ సీఎం జగన్ ను కలిసారు. స్నేహ హస్తం అందించారు. డీఎస్సీ అంశంతో సహా ప్రజా సమస్యల పైన కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. జగన్ తో సుదీర్ఘంగా సాగిన సీపీఐ నేతల సమావేశం.. జగన్ నిర్ణయం ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిగా మారుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ తో సీపీఐ కీలక నేతలు సమావేశం అయ్యారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి. హరినాథరెడ్డి తదితరులు జగన్‌ను కలిశారు. ఏపీలో వర్షా భావం, వ్యవసాయ సమస్యలపై తొలుత చర్చించారు. ఈ సమస్యల పైన సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న విజయవాడలో నిర్వహించనున్న రౌండ్‌టేబుల్ సమావేశానికి వైఎస్సార్‌సీపీని ఆహ్వానించినట్లు సీపీఐ నేతలు తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొనాలని వైసీపీని సీపీఐ నేతలు ఆహ్వానించారు. ఇదే సమయంలో రాజకీయంగానూ కీలక చర్చలు జరిగాయి. సీపీఐ కీలక ప్రతిపాదన ఎన్నికల సంఘం తాజా వివాదంతో పాటుగా సర్ ప్రక్రియలో భాగంగా ఓట్ల తొలిగింపు అంశం పైనా జగన్ తో చర్చించినట్లు ఈశ్వరయ్య వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు ఉండే విధంగా తాము పోరాటం చేస్తున్నామని.. ఇందులో భాగస్వాములు కావాలని జగన్ ను కోరినట్లుగా వివరించారు. డీఎస్సీ -2025 అక్రమాల పైన సీబీఐ విచారణ జరిగాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, హామీల విస్మరణ, ప్రజా సమస్యల పైన కలిసి పోరాటం చేద్దామని తాము చేసిన ప్రతిపాదనకు జగన్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని ఈశ్వరయ్య చెప్పుకొచ్చారు. అయితే, వైసీపీ ఏర్పాటు తరువాత ఇప్పటి వరకు ఏ అంశంలోనూ ఇతర పార్టీలతో కలిసి పోరాటా లు, ఎన్నికల పొత్తులు లేవు. ఇప్పుడు జగన్ సానుకూలంగా స్పందించారంటూ సీపీఐ నేతలు చెబుతుండటంతో.. రానున్న రోజుల్లో వైసీపీ- సీపీఐ మధ్య చోటు జరిగే చర్చలు.. నిర్ణయాల పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

# వైసీపీ శక్తి మంతం అవుతుందా.. ఘర్‌వాపసీపైనే ఆశలు ..!




వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మళ్లీ శక్తిమంతం అవుతుందా లేదా అనేది ఆ పార్టీ అంతర్గత వ్యూహాలు, ప్రజాదరణ, ‘ఘర్ వాపసీ’ (పాత నాయకులను తిరిగి పార్టీలోకి తీసుకురావడం) వంటి చర్యలపైనే ఆధారపడి ఉన్నాయి. అయితే.. ఇప్పుడు కొత్త చర్చ ప్రారంభమైంది. ఘర్ వాపసీని ప్రధానంగా చేసుకుని రాజకీయాలు చేయాలని పైనుంచి క్షేత్రస్థాయి నాయకులకు ఆదేశాలు అందాయి. 2024 ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ క్యాడర్‌లో నిరాశ పెరిగిన నేపథ్యంలో, పూర్వ వైభవాన్ని సాధించడానికి జగన్ విభిన్న ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ‘ఘర్ వాపసీస అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. దీంతో ‘ఘర్ వాపసీ’పై ఆశలు పెరుగుతున్నాయి. పాత కాపుల కలయికకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గతంలో వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండి, వివిధ కారణాల వల్ల పార్టీని వీడిన లేదా దూరంగా ఉన్న సీనియర్ నేతలను, అలాగే తటస్థంగా ఉన్న పాత నాయకులను తిరిగి పార్టీలోకి తీసుకురావడానికి వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. క్షేత్రస్థాయిలో బలమైన పట్టున్న పాత నేతలు తిరిగి వస్తే, నిరాశలో ఉన్న నియోజకవర్గ స్థాయి క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహం వస్తుందని పార్టీ భావిస్తోంది. మరోవైపు.. రాజకీయ వర్గాల్లో కాంగ్రెస్, వైసీపీల మధ్య భవిష్యత్తులో ఏదైనా రాజకీయ సమన్వయం లేదా విలీనం వంటి ‘ఘర్ వాపసీ’ జరుగుతుందా అనే చర్చలు కూడా తెరపైకి వస్తున్నాయి. అయితే ప్రాంతీయ అస్తిత్వాల రీత్యా ఇవి అంత సులభం కాదని విశ్లేషకులు చెబుతున్నారు. వైసీపీ శక్తిమంతం కావడానికి ఉన్న సవాళ్లు కూడా ఎక్కువగానే కనిపిస్తున్నాయి. 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత పలువురు ముఖ్య నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు అధికార కూటమి వైపు మళ్లారు.రాజకీయ వార్తలు చదవండి స్థానిక సంస్థల ఎన్నికల వేళ వైసీపీలో ఆందోళనకు ఇది కారణమైంది. పార్టీకి పెద్ద సవాలుగా మారింది. దీంతో కేవలం నాయకులు తిరిగి రావడం మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల్లో కోల్పోయిన నమ్మకాన్ని, ముఖ్యంగా మధ్యతరగతి, యువతలో పార్టీపై ఉన్న వ్యతిరేకతను పోగొట్టుకోవడం అత్యవసరమని భావిస్తున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో లేదా పరిపాలనలో విఫలమైతే, ఆ ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకోవడానికి బలమైన ప్రతిపక్షంగా వైసీపీకి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఏదేమైనా.. ప్రస్తుతం దీనిపై భారీగానే కసరత్తు చేస్తున్నారు.

# ఏపీలో ధాన్యం సేకరణపై కీలక నిర్ణయం..

ఏపీలో రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా సజావుగా ధాన్యం సేకరణకు సన్నద్ధం కావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ, గోనె సంచుల లభ్యత, రవాణా, మిల్లింగ్, నిల్వలు, నాణ్యత నియంత్రణ, ఐటీ వ్యవస్థలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించి, ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తగిన సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా, సకాలంలో సేకరణ ప్రక్రియను పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు మంత్రి. ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యం సేకరణపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఖరీఫ్ ధాన్యం సేకరణకు సంబంధించి రాష్ట్రస్థాయి సమావేశం, వర్క్‌షాప్‌లో కీలక అంశాలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ధాన్యం సేకరణ కార్యకలాపాలు సకాలంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. నవంబర్ 1 నుంచి ధాన్యంసేకరణ ప్రారంభిస్తామని మంత్రి మనోహర్ తెలిపారు. ధాన్యం సేకరణను వ్యాపార లావాదేవీలా కాకుండా.. రైతులకు న్యాయం చేసే ఒక ముఖ్యమైన బాధ్యతన్నారు మంత్రి మనోహర్. రైతును తాము రాజుగా భావిస్తామని.. వ్యవసాయశాఖ సిబ్బంది కళ్లాల దగ్గర నుంచి ధాన్యం రవాణాను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. గన్నీ బ్యాగుల లభ్యతపై కచ్చితమైన తనిఖీలు చేపట్టాలని సూచించారు మంత్రి మనోహర్. ఒకవేళ అవసరం అనుకుంటే హెచ్‌డీపీఈ బ్యాగులను వినియోగించాలని.. 31వేల వాహనాలను ధాన్యం రవాణాకు వినియోగిస్తున్నామన్నారు. ఈసారి ధాన్యం సేకరణకు సంబంధించి గుజరాత్ తరహాలో అత్యాధునిక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడు రోజుల ముందుగానే ప్రతికూల వాతావరణం, మిగిలిన సమస్యల్ని రిపోర్ట్ చేయాలన్నారు. ఈసారి మొత్తం 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అంచనాలు ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ఏడాది ధాన్యం సేకరణ కోసం 6.1 కోట్ల ధాన్యం గన్నీ బ్యాగ్‌లను సిద్ధం చేశామని.. రైతుల బ్యాంక్ అకౌంట్‌లలో రవాణా ఖర్చుల్ని జమ చేస్తామన్నారు. రైతులు కళ్లాల దగ్గర నుంచే ధాన్యాన్ని సేకరించి.. వారికి నచ్చిన మిల్లులకు తీసుకెళ్లొచ్చని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఫిర్యాదులు, ఇతర సమాచారం అందించేందుకు 1967 టోల్‌ఫ్రీ నంబర్, జిల్లా కలెక్టరేట్లలో కాల్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.



ధాన్యం సేకరణ సమయంలో రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. గత సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించామని.. ఏకంగా 7 లక్షల మంది రైతులకు నేరుగా మేలు చేశామన్నారు. అలాగే గతేడాది ఖరీఫ్‌లో 92శాతానికిపైగా రైతుల బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేశామని గుర్తు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో కూడా ప్రతి రైతు దగ్గర నుంచి ధాన్యం సేకరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులు కళ్లాల్లో ధాన్యం పెట్టుకుని ఎదురుచూసే పరిస్థితి రాకూడదని అధికారుల్ని ఆదేశించారు.

## శ్రీ సత్యసాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం: మంత్రి సవిత

శ్రీ సత్యసాయి జిల్లా,: శ్రీ సత్యసాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి అన్నారు. కార్ల పరిశ్రమ దగ్గర నుంచి గగన తలంలో ఎగిరే విమానాల పరిశ్రమలు సత్యసాయి జిల్లాకి రావడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని చెప్పుకొచ్చారు. ఈరోజు(శుక్రవారం)జిల్లాలోని కొత్తచెరువులో నూతన జడ్పీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చొరవతోనే జిల్లాకు పరిశ్రమలు వెల్లువెత్తున్నాయన్నారు. సత్యసాయి జిల్లాకు తాగునీరు, సాగునీరు అందించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు, సీఎం చంద్రబాబు దే అని మంత్రి సవిత కొనియాడారు. శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జడ్పీటీసీ స్థానాలను గెలుస్తామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో టీడీపీ విజయమే లక్ష్యమని చెప్పుకొచ్చారు. టీడీపీ శ్రేణులు సమష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు.



## మంటల్లో బస్సు.. 9 మంది సజీవదహనం



నోయిడా : ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 9 మంది ప్రయాణికులు మరణించారు. ఢిల్లీలోని కశ్మీర్ గేట్ నుంచి ఉత్తరప్రదేశ్ వెళ్తున్న పర్యాటకుల డబుల్ డెక్కర్ స్లీపర్ బస్సు యమునా ఎక్స్‌ప్రెస్ రహదారిపై మరోబా వద్దకు రాగానే 33వ మైల్ వద్ద రాత్రి 11.30 గంటల సమయంలో మంటల్లో చిక్కుకుంది. బస్సులో పొగలు గమనించిన ప్రయాణికులు.. ఆపాలని కోరినా డ్రైవర్ వినకుండా అలాగే ముందుకు పోనివ్వటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో బస్సులో 35 మంది ప్రయాణిస్తున్నారు. వారిలో 9 మంది కాలిన గాయాలు, పొగతో ఊపిరాడక బస్సులోనే మరణించారు. కొందరు బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. మి గిలినవారిని ఫైర్ సిబ్బంది రక్షించారు. బస్సు డ్రైవర్ పవన్, కండక్టర్ యోగేశ్ నిర్లక్ష్యం వల్లనే ఘోర ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు. ‘బస్సు బుధవారం రాత్రి 9.30 గంటలకు ఢిల్లీలోని కశీర్ గేట్ నుంచి బయలుదేరింది. అది యూపీలోని గౌతమబుద్ధ నగర్‌లో ఆగాల్సి ఉంది. మహోబా వద్దకు రాగానే బస్సు ముందు భాగం నుంచి పొగలు రావటాన్ని గమనించిన కొందరు ప్రయాణికులు.. బస్సును ఆపాలని డ్రైవర్‌ను కోరారు. కానీ, అందుకు డ్రైవర్, కండక్టర్ నిరాకరించారు. ఇలాంటివి మామూలే. మీరు చస్తే చావండి కానీ.. బస్సును మాత్రం ఆపేది లేదు అని చెప్పారు. డ్రైవర్ సీటు కింది నుంచి మంటలు రావడంతో బస్సును ఆపేసి వారిద్దరూ అందులోంచి దూకేసి పారిపోయారు. బస్సుకు నిప్పంటుకుందని ఇతర ప్రయాణికులను మేము అప్రమత్తం చేసేలోపే మొత్తం పొగ నిండిపోయింది. మేము బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నాం’ అని సునీల్‌కుమార్ అనే ప్రయాణికుడు తెలిపాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి పవన్, యోగేశ్‌తోపాటు మరో డ్రైవర్‌ను కూడా గురువారం అరెస్టు చేశారు. కాగా, బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

# అణుబాంబులకు భయపడం

## పాకిస్థాన్‌కు మరోసారి భారత్ హెచ్చరిక




పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. అణ్వాయుధ బెదిరింపులపై భారత్ మరోసారి తన కఠిన వైఖరిని స్పష్టం చేసింది. సరిహద్దుల్లో శత్రుపూరిత చర్యలకు దిగినా లేదా అణు బెదిరింపులకు పాల్పడినా ఇకపై ఎంతమాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. గురువారం నిర్వహించిన ‘డెఫ్ కాన్ 2026’ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ‘ఆపరేషన్ సిందూర్’ ద్వారా భారత్ తన వ్యూహాత్మక రక్షణ విధానంలో తీసుకొచ్చిన చారిత్రాత్మక మార్పులను ప్రపంచానికి స్పష్టంగా చాటిచెప్పామని వెల్లడించారు. ‘న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్’ను సహించేది లేదు పాకిస్థాన్ దశాబ్దాలుగా ప్రయోగిస్తున్న అణు బెదిరింపు వ్యూహాలకు భారత్ ఇక లొంగదని రాజ్‌నాథ్ సింగ్ తేల్చి చెప్పారు. “ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ చేసిన అణు బెదిరింపులకు భారత్ ఏమాత్రం వెనకడుగు వేయలేదు. ఇకపై ఎలాంటి ‘న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్’ను భారతదేశం ఎంతమాత్రం సహించదు” అని ఆయన స్పష్టం చేశారు. మన జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తూ పాకిస్థాన్ నుంచి ఏ రకమైన దురాక్రమణ లేదా కుట్ర జరిగినప్పటికీ.. దానికి తీవ్ర స్థాయిలోనే సమాధానం ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.చాశ్రీంశీ =ఘుఽ - పయ్యావుల కేశవ్.. కాసుల కుస్తీ.. ! ఉగ్రవాదం ఉన్నంతవరకు చర్చలు, వాణిజ్యం అసాధ్యం పాకిస్థాన్‌తో సంబంధాల పునరుద్ధరణపై భారత్ వైఖరి అత్యంత స్పష్టంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. ఒకవైపు సరిహద్దుల వెనుక నుంచి ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, మరోవైపు శాంతి చర్చలు జరపడం సాధ్యం కాదు. ఉగ్రవాద చర్యలు కొనసాగుతున్నంత కాలం పాక్‌తో ఎలాంటి వ్యాపార, వాణిజ్య సంబంధాలు నెరపడం జరగదు. సాధారణ దౌత్య సంబంధాలు కొనసాగాలంటే పాకిస్థాన్ మొదట తన భూభాగంలో ఉగ్రవాద స్థావరాలను పూర్తిగా మట్టుబెట్టాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. సింధూ జలాలు, పహల్గామ్ ఘటనపై ఘాటు వ్యాఖ్యలు “రక్తం, నీరు ఒకేసారి కలిసి ప్రవహించలేవు” అనే కఠిన సూత్రాన్ని భారత్ ఆచరణలో చూపిందని రక్షణ మంత్రి గుర్తుచేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ద్వారా భారత్ తన సార్వభౌమాధికారాన్ని చాటుకుందని తెలిపారు. 2025 ఏప్రిల్‌లో పహల్గామ్‌లో 26 మంది నిరాపరాధుల ప్రాణాలను బలిగొన్న క్రూరమైన ఉగ్రదాడితో పాకిస్థాన్ తన ‘లక్ష్మణ రేఖ’ను దాటిందని, అందుకే భారత్ అత్యంత కఠినమైన ‘ఆపరేషన్ సిందూర్’ను చేపట్టిందని వివరించారు. ఈ సైనిక చర్యలో భాగంగా పాకిస్థాన్ తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, శిక్షణా శిబిరాలపై భారత దళాలు ఖచ్చితమైన వ్యూహాత్మక దాడులు జరిపి ధ్వంసం చేశాయని చెప్పారు రక్షణ వ్యూహంలో విప్లవాత్మక మార్పు.. ‘డిటరెన్స్ బై పనిష్‌మెంట్’ భారతీయ సైనిక సిద్ధాంతంలో వచ్చిన ప్రధాన మార్పును రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా విశ్లేషించారు. ఇప్పటివరకు భారత్ అనుసరించిన ‘డిటరెన్స్ బై డినయల్’ ప్రత్యర్థి దాడిని కేవలం అడ్డుకోవడం విధానం నుండి ‘డిటరెన్స్ బై పనిష్మెంట్’ చర్యలకు దిగితే కోలుకోలేని విధంగా శిక్షించడం వైపు సైన్యం అడుగులు వేసిందని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు వీలుగా త్రివిధ దళాల (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్) మధ్య పూర్తి సమన్వయాన్ని సాధిస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భారత రక్షణ వ్యవస్థను మునుపెన్నడూ లేనివిధంగా ఆధునికీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొత్తంగా డెఫ్ కాన్ 2026 వేదికగా రక్షణ మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు, సరిహద్దు భద్రత, ఉగ్రవాద నిర్మూలన విషయంలో భారత్ ఎంతటి కఠిన వైఖరితో ఉందో పునరుద్ఘాటించాయి.

## వినాయక నిమజ్జనాలు.  తొందరగా ముగించుకోవాలి..



గోకవరం సెప్టెంబర్ 25 జిఎస్బి వార్త : గోకవరం మండలంలో వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అక్కడక్కడ ఇంకా గణేష్ మండపాలు ఉండడంతో ఇంకా మిగిలి ఉన్న విగ్రహాలను శని ఆదివారాల్లో నిమజ్జన కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించుకుని చీకటి పడకుండా ఉదయం పూటే నిమజ్జన కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టింగా ముఖ్యంగా ఈ వర్షాల వల్ల నదులు చెరువులు పూర్తిగా నిండి ఉండడంతో గమనించి కమిటీ వారికి అలాగే భక్తులకు సిఐ మూర్తి శుక్రవారం పోలీస్ స్టేషన్ నందు విజ్ఞప్తి చేశారు..

## వనదుర్గమ్మ ఆలయంలో వైభవంగా "ఖడ్గమాల" పూజలు

### అమ్మవారికి ఘనంగా చండీ హోమం



అన్నవరం,(జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ - 25 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం రత్నగిరి కొండపై వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా "ఖడ్గమాల పూజలు,చండీహోమం" అత్యంత వైభవంగా నిర్వహించారు. నూతన ఆర్జిత సేవగా ప్రారంభమైన ఖడ్గమాల పూజలు ఉదయం 7.30 నుండి 8.30 వరకూ నిర్వహించారు.1116/- రూపాయల టిక్కెట్ రుసుముతో  పలువురు భక్తులు ఖడ్గమాల పూజలలో పాల్గొన్నారు. పూజలు అనంతరం వారందరికీ అమ్మవారి రాగి రూపు,కంకణం,అమ్మవారి కుంకుమ,శేషవస్త్రం, 250 గ్రాముల పులిహోర ప్రసాదంగా అందజేశారు. అనంతరం ఉదయం 9 గంటలకు అమ్మవారికి చండీహోమం ప్రారంభించారు.రూ. 750/- చెల్లించిన భక్తులు చండీహోమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవాచనం, మండపారాధన,అమ్మవారికి మూల మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.హోమం వద్ద విశేష పూజలు అనంతరం ఉదయం 11 గంటలకు అర్చకులు, ఋత్వికులు హోమ గుండంలో పవిత్ర ద్రవ్యాలు సమర్పించి చండీహోమానికి ఘనంగా పూర్ణాహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు , వ్రతపురోహితులు మరియు వేదపండితులు,ఋత్విక బృందం తదితరులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు, అధికారులు,సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సత్యదేవునికి నాగహారతి బహుకరణ



అన్నవరం,(జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ - 25 : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారికి శుక్రవారం ఇద్దరు దేవస్థానం వ్రతపురోహిత సూపర్వైజర్లు నాగహారతి స్టాండ్ బహుకరించారు.చామర్తి కన్నబాబు, జగ్గారావు కలసి రూ. 16,000/- విలువజేసే నాగహారతి స్టాండ్ దేవస్థానం ఈఓ ఎన్. ఎస్ చక్రధరరావుకు అందజేసి,ఆలయంలో స్వామివారి వైధిక కార్యక్రమాలలో వినియోగించాలని కోరారు.వీరిని ఈఓ చక్రధరరావు అభినందించారు.

## కోకనాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా గాదం మహేష్ ఏకగ్రీవ ఎన్నిక




కాకినాడ సిటీ సెప్టెంబర్ 25 జి ఎస్ బి వార్త : ప్రతిష్టాత్మకమైన 'కోకనాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్' అధ్యక్షుడిగా ప్రముఖ వ్యాపారవేత్త గాదం చంద్రశేఖర్ (మహేష్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కమర్షియల్ రోడ్డులోని ఛాంబర్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉ పాధ్యక్షుడిగా ఏ.వి. రంగారావు ఎన్నికవ్వగా, డైరెక్టర్లుగా ఏ.కె. విశ్వనాథం, సి. నరసింహారావు, దంటు భాస్కర్, కె.వి.ఎస్. సీతారాం, ఎమ్.ఎస్. కుమార్, పి.వి. రావు, శ్రీరాం భగవతి తదితరులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, దాదాపు 158 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఛాంబర్‌కు తాను వరుసగా రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికవడం ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. సంస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేస్తూ, వ్యాపార వర్గాల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు ప్రముఖులు శాలువాలు, పూలగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

కాకినాడ సిటీ సెప్టెంబర్ 25 జి ఎస్ బి వార్త : స్థానిక భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో, జిల్లా ఉపాధ్యక్షులు ఏడిద కృష్ణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నాయకులు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దీన్‌దయాళ్ అందించిన 'ఏకాత్మ మానవతావాదం', 'అంత్యోదయ' వంటి మహోన్నత సూత్రాలను ఆదర్శంగా తీసుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. సమాజంలో చిట్టచివరి వ్యక్తికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ఆయన ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ రాంకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తుమ్మల పద్మజ, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుండల సాయి కుమార్ యాదవ్, చోడిశెట్టి రమేష్, కోశాధికారి పైడా రవీంద్ర, వివిధ మోర్చాల అధ్యక్షులు మారే బుజ్జి, గంటసాల గోవిందరాజులు, సాయి అపర్ణ, నాయకులు గాలిదేవర శేఖర్, శంకర్ సింగ్, ఒలేటి రాము, సాయిగోపి, అరుణ్, అజ్జరయ్య తదితరులు పాల్గొన్నారు.



## రత్నగిరి పరిసరాలు పరిశీలించిన ఈఓ ఎన్. ఎస్. చక్రధరరావు

### దేవస్థానం పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలి - శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు



అన్నవరం,(జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ - 25 : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం రత్నగిరి పరిసరాలన్నీ దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధర్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. స్వామివారి దర్శణం, వ్రతం ఎలా జరిగిందంటూ, రత్నగిరికి విచ్చేసిన ఓ భక్త బృందం నుండి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా దేవస్థానంలో సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం స్వామివారి 2000/- రూపాయల ఏసీ వ్రత మండపాన్ని పరిశీలించి ఆ విభాగం అధికారులకు కొన్ని సూచనలు చేసారు. భక్తులు తలనీలాలు సమర్పించే కేశఖండనశాలలో కొత్తగా నిర్మిస్తున్న స్త్రీ, పురుషుల వాష్ రూమ్స్ పరిశీలించి, కార్తీకమాసం నాటికి భక్తుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్వామి వారి అంతరాలయం పరిసరాల్లో ఉన్న ఇత్తడి క్యూలైన్ల పోలిష్ పెట్టిన పనులను పరిశీలించారు.దేవస్థానం పబ్లిక్ రిలేషన్ కార్యాలయం నందు గల ప్రోటోకాల్ కి సంబంధించిన రికార్డును పరిశీలించి, అక్కడి గుమస్తా నుండి ప్రొటోకాల్ కు సంబందించిన పలు విషయాలపై ఆరా తీసారు. దేవస్థానం సత్రం గదులు, భూతాధి, అన్నదానం, ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ పర్చూరి కృష్ణ ప్రసాద్,సూపరింటెండెంట్లు గంటా విష్ణు, పసుపులేటి రమేష్,తాడి గుర్రాజు,అత్తి సత్తిబాబు, బిఎస్ఎన్ రాజు, అమ్మిరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలలో "కూటమి నాయకులు బొమ్మిడి " సహాయక చర్యలు



అన్నవరం, ( జి ఎస్ బి వార్త ), సెప్టెంబర్ - 25 : అన్నవరంలో పలు ముంపు ప్రాంతాలను స్థానిక కూటమి ప్రభుత్వ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి, సహాయక చర్యలు చేపట్టారు.శంఖవరం మండలం "మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ" స్వయంగా పర్యవేక్షిస్తూ, యంత్రాంగాన్ని సమన్వయం చేసి, ప్రజలకు సహాయక చర్యలు చేపట్టారు.పంచాయితీ శానిటేషన్ సిబ్బంది, కూటమి నాయకులు సమన్వయంతో కదిలి, ముంపు ప్రాంతాల ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించారు.లోతట్టు ప్రాంతాలలో నిలిచిపోయిన వరద నీటిని దిగువకు పంపే పనులు చేపట్టారు."ఆర్నాబ్ తుఫాన్"  బాధితులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలవడమే మా బాధ్యత" అని స్పష్టం చేసారు.  కష్టకాలంలో అధికారులతో భుజం భుజం కలిపి పనిచేస్తూ, కార్యకర్తలను నడిపిస్తున్న బొమ్మిడి సత్యనారాయణ సేవాతత్పరతపై స్థానికులు, సహాయక బృందాలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఆపదలో ఆదుకున్న నిజమైన ఆపద్బాంధవుడిగా "బొమ్మిడి సత్యనారాయణ" ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఈ సహాయక కార్యక్రమంలో  మడ్డు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం :

### ఎస్పీ బిందు మాధవ్



కాకినాడ సిటీ సెప్టెంబర్ 25 జి ఎస్ బి వార్త : పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన "మెన్ గ్రీవెన్స్ డే" కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఆరుగురు కానిస్టేబుళ్లు ఎస్పీని నేరుగా కలిశారు. తమ వ్యక్తిగత సమస్యలు, బదిలీల ఆవశ్యకతను వివరిస్తూ ఆయనకు వినతిపత్రాలు అందజేశారు. దరఖాస్తులను పరిశీలించిన ఎస్పీ, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. శాఖాపరమైన నిబంధనలు, పరిపాలనా సాధ్యాసాధ్యాలను దృష్టిలో ఉంచుకుని బదిలీ అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తామని, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కానిస్టేబుళ్లకు హామీ ఇచ్చారు.

## పారిశ్రామిక ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

### సీఐటీయూ డిమాండ్



కాకినాడ రూరల్, సెప్టెంబరు 25 జి ఎస్ బి వార్త : కాకినాడ రూరల్ మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే మెరుగుపరచాలని సీఐటీయూ కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన తుపాను వర్షాల కారణంగా పారిశ్రామిక వాడలో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించేందుకు సీఐటీయూ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించింది. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ, రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు పారిశ్రామిక ప్రాంతంలోని రోడ్లన్నీ పూర్తిగా జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను తొలగించకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరుతోందని, సముద్రంలో కలిసే ప్రధాన కాలువలన్నీ మూసుకుపోయి నీరు నిలిచిపోతోందని పేర్కొన్నారు. ఏపీఐఐసీ అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో పర్యటించాలని, మూసుకుపోయిన కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు చేపట్టి, డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సీఐటీయూ నాయకులు, పారిశ్రామిక కార్మికులు రామకృష్ణ, శ్రీను, అప్పలరాజు, సురేష్, నూకరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## వెంకన్న ఆలయ భూములను కాజేసేందుకు సృష్టించిన తప్పుడు చరిత్ర, ఫోర్జరీ వంశవృక్షం బట్టబయలు -- రద్దు చేస్తూ పురావస్తు శాఖ కమిషనర్ సంచలన ఉత్తర్వులు!



కాకినాడ,గండేపల్లి (జిఎస్ బి వార్త ) : కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, తాళ్లూరు గ్రామంలో వెలసిన అత్యంత ప్రాచీన, చారిత్రక విశిష్టత కలిగిన  వెంకటేశ్వర స్వామి ఆలయం, అరుఘగయ మనవాళ్ళ జీయర్ స్వామి వారి మఠం (తాళ్లూరి మఠం) ఆస్తులను, దేవుని మాన్యాలను అక్రమంగా కాజేసేందుకు జరిగిన ఒక పెద్ద కుట్రను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురావస్తు శాఖ తన తుది ఉత్తర్వుల ద్వారా బట్టబయలు చేసింది. 2010లో నాటి అసిస్టెంట్ డైరెక్టర్ సృష్టించిన తప్పుడు చారిత్రక నోట్ మరియు వంశవృక్షాన్ని (జనలాజికల్ చార్ట్ ) పూర్తిగా రద్దు చేస్తూ పురావస్తు శాఖ కమిషనర్ శ్రీ ముత్యాలరాజు రేవూ, ×.ూా.ా (తేదీ: 11-09-2026) అత్యంత ఘాటుగా ఉత్తర్వులు జారీ చేశారు.

కుట్ర మరియు నిజాల సవివరమైన నివేదిక:

1. అసత్యాలు మరియు ఫోర్జరీ ఆధారాల సృష్టి:

పొడుగు శేషావతారం (తండ్రి: జగన్నాధ స్వామి) అనే వ్యక్తి గుడి ఆస్తులను, వందలాది ఎకరాల దేవుని భూములను తమ సొంతం చేసుకొనే దురుద్దేశంతో ఒక తాటాకు పత్రాన్ని తెరపైకి తెచ్చారు. 2010లో అప్పటి పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను తప్పుదోవ పట్టించి, ఆ తాటాకు పత్రంలో ఎక్కడా లేని అంశాలను నివేదికలో చొప్పించారు. రెడ్డి రాజులు తమ పూర్వీకుడైన "పొడుగు చిత్తయ్య" అనే వ్యక్తికి మఠం, గ్రామ వీధులు, భూములు దానం చేసినట్లుగా ఒక అభూతకల్పనను సృష్టించి, ఒక తప్పుడు వంశవృక్షాన్ని (జనలాజికల్ చార్ట్ ) సృష్టించారు.

2. న్యాయపోరాటం మరియు నిజాల బహిర్గతం:

ఈ మోసాన్ని మరియు అక్రమాలను సహించని తాళ్లూరి మఠం ధర్మకర్త, వంశపారంపర్య మఠాధిపతి అయిన  జనార్ధన వరాహ నరసింహమూర్తి  2017 నుండి సుదీర్ఘ చట్టపరమైన పోరాటం ప్రారంభించారు. సమాచార హక్కు చట్టం  ద్వారా మరియు తిరుగులేని చారిత్రక ఆధారాలతో పొడుగు వంశస్థుల తప్పుడు నివేదికలను, వారు చూపిన తాటాకు పత్రంలోని బోగస్ అంశాలను ప్రభుత్వానికి రుజువులతో సహా బట్టబయలు చేశారు.

3. కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖల విచారణలో తేలిన నిజాలు:

ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ నేతృత్వంలో 20-11-2024న తాళ్లూరులో బహిరంగ విచారణ (పబ్లిక్ హియరింగ్ ) నిర్వహించారు. ఈ క్రమంలో కేంద్ర పురావస్తు శాఖ (ఏ ఎస్ ఐ - చెన్నై ఎపిగ్రఫీ బ్రాంచ్) సదరు తాటాకు పత్రాన్ని శాస్త్రీయంగా పరిశీలించి షాకింగ్ నిజాలను వెల్లడించింది:

ఆ తాటాకు పత్రం రెడ్డి రాజుల కాలం నాటిది (13-14వ శతాబ్దం) కానే కాదు. అది కేవలం 19 లేదా 20వ శతాబ్దానికి చెందిన ఆధునిక పత్రం. అందులో కేవలం ఒక వ్యక్తికి గుడి పూజా విధానాలు అప్పగించినట్లు మాత్రమే ఉంది తప్ప, ఎక్కడా భూముల దానం లేదా వంశవృక్షాల ప్రస్తావన లేదు. నివేదికలో రామానుజాచార్యులు 9-10వ శతాబ్దానికి చెందినవారని రాసిన అంశం కూడా చారిత్రక తప్పిదమని, ఆయన 11-12వ శతాబ్దానికి చెందినవారని కమిటీ తేల్చింది.

4.కమిషనర్ కఠిన ఉత్తర్వులు -- అక్రమ రిజిస్ట్రేషన్లు శూన్యం:

ఈ తిరుగులేని నివేదికల ఆధారంగా, పురావస్తు శాఖ కమిషనర్ 2010 నాటి ఆ తప్పుడు వంశవృక్షాన్ని మరియు చారిత్రక నోట్‌ను తక్షణమే రద్దు (కాన్సల్ ) చేశారు. అంతేకాకుండా, ఆ తప్పుడు నివేదిక ఆధారంగా పొడుగు వంశస్థులు చేసుకున్న ఎలాంటి హక్కుల మార్పిడి, అల్టరేషన్లు లేదా రిజిస్ట్రేషన్లు అయినా సరే చట్టబద్ధంగా చెల్లవని, అవన్నీ మొదటి నుండి "శూన్యం" (నిల్ అండ్ వాయిడ్ ) అని తమ ఉత్తర్వులలో అత్యంత స్పష్టంగా పేర్కొన్నారు.

5.కోర్టు కేసుపై దీని ప్రభావం: ఈ తప్పుడు, ఫోర్జరీ పత్రాల అండతో పొడుగు శేషావతారం  దేవాదాయ ట్రిబ్యునల్ (ఆంధ్ర ప్రదేశ్ ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ ) లో O.A. No. 59/2011 కేసు వేసి స్వామి వారి భూములపై హక్కుల కోసం ప్రయత్నిస్తున్నారు. పురావస్తు శాఖ జారీ చేసిన ఈ చారిత్రాత్మక రద్దు ఉత్తర్వులను (కెన్సెలేషన్ ఆర్డర్స్ ) ఇప్పుడు గౌరవనీయ కోర్టు ముందు సాక్ష్యంగా సమర్పించనున్నారు. దేవుని ఆస్తులను అక్రమంగా దక్కించుకోవాలని చూసిన వారి ఆటలు ఈ ఉత్తర్వులతో ముగిసిపోయాయని, కోర్టులో కూడా దేవస్థానానికి, మఠానికి పూర్తి న్యాయం జరగనుందని స్పష్టమవుతోంది..

## 20 ఏళ్ల నాటి పైప్‌లైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### - 5వ డివిజన్లో రూ.43.50 లక్షలతో నూతన తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు

### - నెల రోజుల్లో పనులు పూర్తి చేస్తాం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త): స్థానిక 5వ డివిజన్ మఠం వీధిలో తాగునీటి సరఫరా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా చర్యలు చేపట్టినట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రూ.43.50 లక్షల అంచనా వ్యయంతో పాత పైప్‌లైన్ స్థానంలో ఏర్పాటు చేయనున్న 110 ఎంఎం నూతన తాగునీటి పైప్‌లైన్ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మఠం వీధిలో సుమారు 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పీవీసీ పైప్‌లైన్ తరచూ మరమ్మతులకు గురవుతోందన్నారు. పైప్‌లైన్‌లోని కొన్ని ప్రాంతాలు డ్రైనేజీల మీదుగా ఉండటంతో లీకేజీలు ఏర్పడిన సందర్భాల్లో తాగునీరు కలుషితమయ్యే సమస్య తలెత్తుతోందన్నారు. ప్రజలు ఈ సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం కోసం నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మఠం వీధితో పాటు దాని పరిసర వీధులకు కూడా నూతన 110 ఎంఎం పైప్‌లైన్ ద్వారా తాగునీటి సరఫరా కల్పించేలా పనులు చేపడుతున్నట్లు వివరించారు. భవిష్యత్తులో డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టినా నూతన పైప్‌లైన్‌కు ఇబ్బందులు తలెత్తకుండా సరైన అలైన్‌మెంట్‌తో పనులు చేపట్టాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు చెప్పారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా నెల రోజుల్లోనే పనులను పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. పనులను కూటమి నాయకులు కూడా దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, లో-వోల్టేజ్ వంటి సమస్యలను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. గత రెండేళ్లలో నియోజకవర్గంలో లో-వోల్టేజ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో 130కి పైగా నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాగా మఠం వీధి తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతంగా ఉందని, కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకానికి అనుగుణంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రూ.43.50 లక్షలతో చేపడుతున్న నూతన తాగునీటి పైప్‌లైన్ పనులతో మఠం వీధి పరిసర ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దుమ్ములపేటలో డ్రైనేజీలను పరిశీలించిన నగర కమిషనర్ :

### ఆక్రమణదారునికి రూ.5 వేల జరిమానా

కాకినాడ సిటీ సెప్టెంబర్ 25 జి ఎస్ బి వార్త : నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా 10వ డివిజన్ దుమ్ములపేటలోని ప్రధాన డ్రైనేజీని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈ పర్యటనలో రహదారిని ఆక్రమించి ఇటుకలు, ఇసుక వంటి నిర్మాణ సామగ్రి నిల్వ ఉంచిన స్థానికుడికి కమిషనర్ రూ.5,000 జరిమానా విధించారు. రాకపోకలకు ఆటంకం కలిగించేలా రోడ్లపై సామగ్రి వేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించగా, సిబ్బంది వెంటనే పూడికతీత పనులు చేపట్టారు. అనంతరం రాజీవ్ గృహకల్ప సముదాయంలో తాగునీటి సరఫరాను, రైల్వే ట్రాక్ సమీపంలోని డ్రైనేజీ ప్రవాహాన్ని పరిశీలించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల దృష్ట్యా జేసీబీలతో వ్యర్థాలు తొలగిస్తూ నీరు సజావుగా సాగేలా చూస్తున్నామని, ముంపు ప్రాంతాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలు సిద్ధం చేశామని కమిషనర్ తెలిపారు. ప్రజలు డ్రైనేజీల్లో వ్యర్థాలు వేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డీఈలు లక్ష్మీనారాయణ, ఫణీంద్ర, ప్రవీణ్ చంద్ర, ఏఈ రత్నావళి, కూటమి ప్రతినిధులు పాల్గొన్నారు.

# జ్యోతిష్యం ప్రకారం, చంద్ర గ్రహణ సమయంలో పుట్టే పిల్లలపై ఎలాంటి ప్రభావం పడుతుందంటే...




2025 జ్యోతిష్యశాస్త్రం ఈ ఏడాది సెప్టెంబర్ ఏడో తేదీన అంటే ఆదివారం రోజున రెండో చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. ఈ గ్రహణాన్ని చాలా మంది అశుభకరంగా పరిగణిస్తారు. గ్రహణాల సమయంలో ప్రపంచంపై, మానవుల జీవితాలపై ప్రభావం చూపుతుంది. ఇదిలా ఉండగా చంద్ర గ్రహణం సమయంలో జన్మించిన పిల్లల స్వభావం, వారి భవిష్యత్తులపై లోతైన ప్రభావం చూపుతుందని చాలా మంది నమ్ముతారు. ఈ నేపథ్యంలో చంద్ర గ్రహణం సమయంలో జన్మించిన పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందనే ప్రశ్న చాలా మంది మదిలో మెదులుతూ ఉంటుంది. ఈ సందర్భంగా గ్రహణం సమయంలో జన్మించి పిల్లల వ్యక్తులు ఎలా ఉంటారనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, గ్రహణం సమయంలో, ప్రకృతి చాలా సున్నితంగా మారుతుంది. ఇలాంటి సమయంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో ప్రతికూల శక్తుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో సూతక్ కాలం నుంచి మోక్ష కాలంలో జన్మించిన వ్యక్తులు అనేక రుగ్మతలతో పుడతారు. వీరు ఎక్కువగా మానసిక అనారోగ్యంతో ఉంటారు. వీరికి శరీర భాగంలో ఏదో ఒక లోపం ఉంటుంది. గ్రహణం సమయంలో జన్మించే వ్యక్తులు బాల్యం నుంచే నయం లేని వ్యాధులతో బాధపడొచ్చు. వీరికి వచ్చిన వ్యాధులకు ఎలాంటి మందులు దొరకకపోవచ్చు. అందుకే చాలా మంది సంతానం కోసం ప్లాన్ చేసుకునే వారు గ్రహాలు, నక్షత్రాలు, తిథి, ముహుర్తాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. అయితే ఈ సమయంలో పిల్లలు పుడితే దాదాపు ప్రతికూల ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. అయితే ఎవరు ఎప్పుడు పుడతారో, ఎప్పుడు మరణిస్తారో ఎవరికి కచ్చితంగా తెలియకపోయినా, జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం.

హిందూ గ్రంథాల ప్రకారం, గర్భధారణకు సంబంధించి ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. అమావాస్య, పంచక కాలం, సూర్య గ్రహణం, చంద్ర గ్రహణాల సమయంలో ఎప్పటికీ గర్భం దాల్చకూడదని, దీన్ని అశుభంగా పరిగణిస్తారు. అలాగే పగటి పూట, బ్రహ్మ ముహుర్తంలో సాయంత్రం గర్భం దాల్చకూడదు. ఒకవేళ సాయంత్రం గర్భధారణ జరిగితే, రాక్షస స్వభావం ఉండే బిడ్డ పుడుతారని జ్యోతిష్యశాస్త్రం చెబుతోంది. హిందూ మత గ్రంథాల ప్రకారం, గ్రహణం సమయంలో స్త్రీ, పురుషులిద్దరూ కలయికకు దూరంగా ఉండాలి. పొరపాటున ఆ సమయంలో ఆ కార్యంలో పాల్గొంటే నరక యాతన అనుభవించాల్సి వస్తుంది. ఈ సమయంలో శారీరక సంబంధం నుండి పుట్టిన బిడ్డకు జీవితాంతం అనేక సమస్యలు ఎదురవుతాయి. అలాగే గ్రహణం సమయంలో గర్భిణులు నిద్రపోకూడదు. ఏదైనా సోఫాలో లేదా కుర్చీలో కూర్చొని పుస్తకం చదవడం వంటి పనులు చేయాలి. గ్రహణ కాలంలో ఇంట్లోనే ఉండాలి. పదునైన వస్తువుల(చాకు, కత్తి)తో ఎలాంటి పనులు చేయకూడదు. చెట్లను కూడా తాకరాదు.

# కేవలం రెండు వస్తువులు ఉంటే చాలు, బట్టలపై నూనె మరకల్ని 10 నిమిషాల్లో తొలగించవచ్చు



వంటగదిలో పనిచేసేటప్పుడు తరచుగా నూనె మరకలు బట్టలపై పడతాయి. ఈ మరకలు చాలా మొండిగా ఉంటాయి. వాటిని తొలగించడం చాలా కష్టం. దీంతో, చాలా మంది బట్టలపై ఉన్న నూనె మరకలను శుభ్రం చేయడానికి డ్రైక్లీనింగ్‌కి ఇస్తారు. కానీ ఈ మరకలను శుభ్రం చేయడానికి ప్రతిరోజూ డ్రై క్లీనింగ్ కోసం బట్టలు ఇవ్వడం ఖర్చుతో కూడుకున్న పని. ఇది అందరికీ సాధ్యం కాకపోవచ్చు. అయితే, ఇంట్లో దొరికే రెండు వస్తువులతో ఈజీగా ఈ మరకల్ని తొలగించవచ్చు. ఆ ట్రిక్ ఏంటో ఇప్పుడు చుద్దాం. వంటగదిలో వంట చేసేటప్పుడు, లేదా ఏదైనా తినేటప్పుడు నూనె మరకలు పడుతుంటాయి. బట్టలపై నూనె మరకలు పడటం చాలా సాధారణం. అయితే, ఈ మరకలు బట్టల అందాన్ని పాడుచేస్తాయి. అయితే, బట్టలపై పడ్డ నూనె మరకల్ని తొలగించడం చాలా కష్టం. ఉతికిన తర్వాత కూడా ఇవి పూర్తిగా క్లీన్ అవ్వవు. చాలా మంది ఖరీదైన డిటర్జెంట్లు, రకరకాల ప్రొడక్ట్స్ వాడుతుంటారు. అయినా ఫలితం ఉండదు. దుస్తులపై నూనె మరకలు పడితే వాటిని తొలగించడం చాలా సులభం అంటున్నారు కంటెంట్ క్రియేటర్ శశాంక్ ఆల్షి. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా సులభమైన చిట్కా చెప్పారు. ఇంట్లో కేవలం రెండు వస్తువులు ఉంటే చాలు. 10 నిమిషాల్లో బట్టలపై పడ్డ నూనె మరకలు తొలగించుకోవచ్చని చెప్పారు. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు చుద్దాం.

కావాల్సిన పదార్థాలు : నూనె మరకల్ని తొలగించడానికి పెద్ద పెద్ద ప్రొడక్ట్స్ అవసరం లేదు. ఇంట్లో కేవలం రెండు వస్తువులు ఉంటే చాలు. ఏ ఇంట్లో అయినా అవి సులభంగా దొరుకుతాయి. అవి ఏంటంటే..

- ముందుగా నూనె మరకలు పడ్డ బట్టల్ని తీసుకోండి.
  వాటి కింద ఒక ప్లేట్ లేదా మందపాటి కార్డ్‌బోర్డ్ ఉంచండి.
- ఇలా ఉంచడం వల్ల మరక క్లాత్ యొక్క మరోవైపు వ్యాపించకుండా నిరోధిస్తుంది.
- ఇప్పుడు మరక ఉన్న ప్రదేశంలో బేకింగ్ సోడా బాగా అప్లై చేయండి.
- దానిపై కొన్ని చుక్కల డిష్ వాషింగ్ లిక్విడ్ యాడ్ చేయండి.
- రెండింటినీ తేలికగా కలిపి పేస్టులా చేసి మరక మీద బాగా పూయండి.
- ఆ తర్వాత 10 నిమిషాలు అలాగే ఉంచండి.
- పది నిమిషాల తర్వాత దుస్తులను శుభ్రమైన నీటితో ఉతకాలి.
- ఇలా చేయడం వల్ల మరక పూర్తిగా తొలగిపోతుందని శశాంక్ చెబుతున్నారు.

# ఊరికూరికే నోటి పూత వస్తోందా, ఇప్పుడు చెప్పేవి రాస్తే



నోటి పూత.. అంటే నోట్లో చిన్న పుండ్లు, బొబ్బల్లా ఏర్పడతాయి. దీంతో తినడం, తాగడం, మాట్లాడడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. కొన్నిసార్లు ఇవి పెదాల లోపలి భాగంలో అయితే మరికొన్నిసార్లు బుగ్గలు, నాలుక, చిగుళ్లపై ఏర్పడతాయి. వీటిని తగ్గించేందుకు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా మళ్లీ మళ్లీ వచ్చి ఇబ్బంది పడతాయి. సమస్య పెరిగినప్పుడు నీరు తాగడం కూడా కష్టంగానే ఉంటుంది. అలాంటప్పుడు ఏదో ఓ మందు బిల్ల తెచ్చి వాడతారు. అలా కాకుండా ఏ కారణం వల్ల సమస్య వస్తుంది. తిరిగి రాకుండా ఉండేందుకు ఏం చేయాలో తెలుసుకోండి. సాధారణంగా నోటిపూత అనేది ఎప్పుడోసారి వస్తుంది. కానీ, కొంతమందికి పదేపదే వస్తుంది. దీనికి మన బాడీలో ఏదైనా విటమిన్స్ తగ్గడం, మరికొన్ని కారణాలు అయి ఉంటాయి. వీటిని ముందుగానే గుర్తించి దూరం చేసుకోవడం వల్ల నోటిపూత సమస్య నుంచి బయటపడొచ్చు. ఒత్తిడి, నిద్రలేకపోవడం వల్ల సమస్య వస్తుంది. ఆడవారిలో పీరియడ్స్, ప్రెగ్నెన్సీ, మెనోపాజ్ టైమ్‌లో హార్మోన్స్ ఇన్‌బ్యాలెన్స్ కారణంగా సమస్య పెరుగుతుంది. ఈ మార్పులు లాలాజల ఉత్పత్తిని కూడా ఎఫెక్ట్ చేస్తాయి. దీంతో డ్రైగా మారి సమస్య మరింతగా పెరుగుతుంది. కాబట్టి, ఈ అలవాట్లకి దూరంగా ఉండాలి. సమస్య తగ్గేందుకు కొన్ని చిట్కాలు హెల్ప్ చేస్తాయి.

గోరువెచ్చని నీటిలో ఓ టీస్పూన్ ఉప్పు వేసి బాగా కలిశాక 30 నుంచి 60 సెకన్ల పాటు నోటిని క్లీన్ చేయాలి. నోటిని ఉప్పు నీటితో పుక్కిలించాలి. రెగ్యులర్‌గా చేస్తే అదనపు ద్రవాలు బయటికి తీయడం, మంటని తగ్గించడం వంటివి చేస్తాయి. ఇన్ఫెక్షన్ తగ్గేందుకు పుండుని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తేనే సమస్య తగ్గుతుంది. కాబట్టి, రోజుకి రెండు, మూడుసార్లు క్లీన్ చేసుకోవాలి.

పుండుపై నేరుగా తేనె రాసినా ఉపశమనం ఉంటుంది. తేనె సహజ యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటుంది. నొప్పిని తగ్గించి, పుండుని హైడ్రేట్‌గా ఉంచడంలో తేనె హెల్ప్ చేస్తుంది. దీని కోసం స్వచ్ఛమైన తేనెని వాడడం మంచిది. రోజుకి రెండు, మూడుసార్లైనా తేనె రాయాలి.

అలోవెరా జెల్ కూడా సమస్యని తగ్గిస్తుంది. అలోవెరాలోని మాయిశ్చరైజింగ్ గుణాలు, సూథింగ్ గుణాలు బ్యాక్టీరియాతో పోరాడుతుంది. దీంతో చాలా వరకూ తగ్గుతుంది. అయితే, ఇది రాసినప్పుడు కాస్తా చేదుగా ఉంటుంది. అందరికీ ఇది నచ్చకపోవచ్చు. కాబట్టి, నచ్చని వారు మిగతా టిప్స్‌ని కూడా ఫాలో అవ్వొచ్చు.

లవంగాల నూనెలో యూజెనాల్ అనే సహజ నొప్పి నివారణ గుణం ఉంటుంది. ఇది తిమ్మిరి, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటుంది. దీనిని కూడా వాడొచ్చు. అందుకోసం కాటన్‌పై కొద్దిగా నూనెని రాసి సమస్య ఉన్న చోట అద్దాలి. దీంతో ఇన్ఫెక్షన్ తగ్గుతుంది. దీనిని నేరుగా రాయడం కంటే కొబ్బరినూనె, ఆలివ్ ఆయిల్, క్యారియర్ ఆయిల్‌తో కలిపి రాస్తే మంచిది.

ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉండే పెరుగు తినడం వల్ల కూడా నోటిలో, జీర్ణ వ్యవస్థలోని బ్యాక్టీరియా బ్యాలెన్స్ అవుతాయి. దీనిని రాయడం వల్ల అల్సర్స్ తగ్గుతాయి. ప్రోబయోటిక్స్ గట్ హెల్త్‌ని కాపాడతాయి. ఇవి ఇమ్యూనిటీని పెంచుతాయి. వాపుని తగ్గిస్తాయి. పెరుగుని రెగ్యులర్‌గా డైట్‌లో చేర్చుకుంటే ఫ్యూచర్‌లో వచ్చే ప్రాబ్లమ్స్‌ని కూడా తగ్గించుకోవచ్చు.

చర్మ సమస్యల్ని దూరం చేయడంలో కొబ్బరినూనె చాలా బాగా పనిచేస్తుంది. ఇందులోని యాంటీ మైక్రోబయల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల కారణంగా పుండుపై రాయడం వల్ల సమస్య తగ్గుతుంది. నూనెని రాయడం వల్ల పుండ్లపై ఓ లేయర్‌లా మారి ఫుడ్స్, డ్రింక్స్ తినేటప్పుడు చికాకు తగ్గుతుంది. బ్యాక్టీరియాతో పోరాడుతుంది. బెస్ట్ రిజల్ట్స్ కోసం కొబ్బరినూనెని రోజుకి రెండుసార్లైనా రాయండి. తినడానికి ముందు రాయడం వల్ల మంచి రిజల్ట్ ఉంటుంది. కొన్నిసార్లు సమస్య పెరిగి మంట ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు ఐస్‌క్యూబ్‌ని నొప్పి ఉన్న చోట సమస్య ఉన్న చోట అదిమిపెట్టుకోవాలి. దీంతో నొప్పి, మంట తగ్గుతుంది. ఇలా చేస్తే చాలా వరకూ రిలాక్స్‌గా ఉంటుంది. అయితే, మనం శుభ్రమైన నీటితో తయారైన ఐస్‌క్యూబ్స్‌ని మాత్రమే వాడాలని గుర్తుంచుకోండి.

స్పైసీ ఫుడ్స్, సాల్టీ ఫుడ్స్ ఎక్కువగా తినడం వల్ల నోటి పూత మరింత పెరుగుతుంది. సిట్రస్ ఫ్రూట్స్, టమాటల వంటివి తిన్నా కూడా నోటిపూత మరింత పెరుగుతుంది. దీంతో పాటు ప్రాసెస్డ్, షుగర్ ఫుడ్స్ తినొద్దు. వీటి వల్ల సమస్య చాలా వరకూ పెరిగి ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి, ఈ ఫుడ్స్‌కి ఎంత దూరం ఉంటే అంత మంచిది. త్వరగా సమస్య తగ్గుతుంది. పోషకాహారం తీసుకోకపోయినా, బాడీలో వేడి, ఒత్తిడి పెరిగినా సమస్య వస్తుంది. హార్మోన్స్ ఇన్‌బ్యాలెన్స్, జింక్, ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్స్ తగ్గడం, విటమిన్ సి ఫుడ్స్ ఎక్కువగా తినడం ట్యాబ్లెట్స్ అతిగా ఉండడం నోరు శుభ్రంగా ఉండకపోవడం వల్ల సమస్య వస్తుంది. కాబట్టి, ప్రాబ్లమ్‌ని గుర్తించి వాటిని దూరం చేసుకోండి.

# వర్షపు నీటితో గోడలు నాని పెయింట్ ఊడిపోతుందా, ఏం చేస్తే గోడలు కొత్తవాటిలా ఉంటాయంటే



వర్షాకాలాన్ని ఎంజాయ్ చేసినప్పటికీ కొన్ని ఇబ్బందులు మాత్రం తప్పవు. ఈ టైమ్‌లో మనసుకి చాలా హ్యాపీగా అనిపిస్తుంది. కానీ, కొన్ని ఇబ్బందులు వస్తాయి. అందులో ఒకటి ఎక్కువ వర్షం కారణంగా గోడలు తడిగా మారతాయి. దీంతో పెయింట్ పెచ్చులు పెచ్చులుగా ఊడిపోతుంది. అలా కాకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. పెయింట్ వేయడానికి ముందు తర్వాత కొన్ని ఫాలో అయితే పెయింట్ ఎప్పుడు కూడా కొత్తగానే ఉంటుంది. రాలిపోదు. గోడలు కూడా చక్కగా కనిపిస్తాయి. అలా కాకుండా నెగ్లెక్ట్ చేస్తే మాత్రం గోడలు పాతబడినట్లుగా మారిపోతుంది. వర్షాలు ఎక్కువగా పడినప్పుడు డాబాలపైన కొన్నిసార్లు నీరు నిల్చిపోతుంది. దీంతో గోడలు తడిగా మారి నీరు వస్తుంది. దీంతో గోడలపై మరకలు ఏర్పడతాయి. నీటి మరకలు ఏర్పడతాయి. దీంతో పాటు గోడలపై వేసిన పెయింట్ కూడా పెచ్చుల్లా రాలిపోతుంది. దీంతో చూడ్డానికి బాగోదు. దీనిని ఎన్నిసార్లు వేసినా అలానే కనిపిస్తుంది. కొత్త గోడలు కాస్తా పర్లేదు. కానీ, గోడలు పాతగా మారే కొద్దీ మరకలు ఎక్కువగా ఏర్పడి గోడలు, ఇల్లు పాతగా మారి డ్యామేజ్ అవుతుంది. పైగా బ్యాక్టీరియా, ఫంగస్‌లు కూడా ఫామ్ అవుతాయి. దీంతో గోడలు డ్యామేజ్ అవ్వడమే కాదు, ఆరోగ్యానికి మంచిది కాదు. పైగా ఎంత నీట్‌గా ఇంటిని ఉంచుకున్నా వీటి వల్ల ఆ డెకరేషన్ కనిపించదు. అందుకే, ముందునుంచే కొన్ని ఫాలో అవ్వాలి. అప్పుడు ఎన్ని వర్షాలు వచ్చినా మీ ఇంటి గోడలు చెక్కు చెదరకుండా ఉంటాయి. అలా కాకుండా ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకోండి.వర్షపు నీటి కారణంగా గోడలు పాడవుతున్నాయంటే ఎక్కడో నీరు లీక్ అవుతుంది. పగుళ్ళ నుంచే నీరు వచ్చి చేరి ఎక్కువగా మరకలు ఏర్పడతాయి. అలా కాకుండా ఉండేందుకు పగుళ్ళు లేకుండా చూసుకోండి. పగుళ్ళు ఎక్కడ ఉన్నాయో చూసి వాటిని ముందుగా కవర్ చేయండి. కొన్నిసార్లు డోర్స్ కూడా వీటివల్ల డ్యామేజ్ అవుతాయి. అలా కాకుండా ఉండాలంటే ముందుగానే పగుళ్ళని కవర్ చేయండి. నీరు నిల్చిపోవడం వల్ల ఎక్కువగా గోడలకి తడి వస్తుంది. గోడలు మొత్తం తేమలా మారి రంగులు పాలిపోవడం, రాలిపోవడం జరుగుతుంది. కాబట్టి, అలా కాకుండా నీరు నిల్చిపోకుండా చూసుకోండి. నీరు పోయే ఫిల్టర్స్ కూడా జామ్ కాకుండా చూసుకోండి. దీంతో నీరు చక్కగా వెళ్లిపోతుంది.

అదే విధంగా, గోడలకి పెయింట్ వేసే ముందు ప్రైమర్ వాడండి. ఇది వాడడం వల్ల బేస్ బాగుంటుంది. పెయింట్ మొత్తం ఈవెన్‌గా స్ప్రెడ్ అవుతుంది. ఎక్కువరోజులు మన్నుతుంది. చూడ్డానికి కూడా లుక్ బాగుంటుంది. పైగా ఈజీగా స్ప్రెండ్ అవుతుంది. సరిగ్గా చెప్పాలంటే పెయింట్‌కి ఇదో గమ్‌లా పనిచేస్తుంది. మంచి బ్రాండెడ్ ప్రైమర్ వాడండి. ఇల్లు కూడా చక్కగా కనిపిస్తుంది. ? పెయింట్స్‌లో చాలా రకాలు ఉంటాయి. అందులో వాటర్ ప్రూఫ్ పెయింట్‌ని సెలక్ట్ చూసుకోండి. వాటిని వాడడం వల్ల ఎక్కువరోజులు మన్నుతాయి. గోడలు కూడా డ్యామేజ్ కాకుండా ఉంటాయి. కాబట్టి, వాటినే సెలక్ట్ చేసుకుని పెయింట్ చేయండి. దీంతో గోడలు దృఢంగా ఉంటాయి. ఎలాంటి చెక్కు చెదరకుండా ఉంటాయి. తేమని నిరోధించే వాటర్ ప్రూఫ్ పెయింట్ వాడండి. వీటి లుక్ కూడా బాగుంటుంది. ? ఎక్కువగా తేమ కారణంగానే పెయింట్ ఊడిపోతుంది. అలాకాకుండా ఉండేందుకు డీహ్యూమిడిఫైయర్స్ వాడండి. దీంతో తేమ తగ్గుతుంది. గోడలు కూడా చక్కగా ఉంటాయి. ఇంట్లో రూమ్స్‌లో డీహ్యూమిడిఫైయర్స్‌ని వాడడం అలవాటు చేసుకోండి.ఇలాంటి కొన్ని కొన్ని టిప్స్ ఫాలో అవ్వడం వల్ల గోడల పెయింట్ పాడవ్వకుండా ఉంటుంది.

# నాభికి ఏ నూనె రాస్తే ముఖం అందంగా మారుతుందో తెలుసా?



మీ నాభి కేవలం ఒక అవయవం మాత్రమే కాదు.. ఆరోగ్యం, అందాన్ని పెంచే రహస్య కేంద్రం కూడా అని మీకు తెలుసా? ఆయుర్వేదంలో నాభిని మర్మ బిందుగా పరగణిస్తారు. ఇది శరీరంలోని వేల నరాలతో కనెక్ట్ చేయబడి ఉంటుంది. ఇది శరీరం అంతటా శక్తిని ప్రసారం చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అందువల్ల, రాత్రి పడుకునే ముందు నాభికి నూనె రాయడం అనేది ఒక పురాతన, ప్రభావవంతమైన ఆయుర్వేద సంప్రదాయం. మచ్చల్లేని ముఖం కోసం నాభిలో ఏ నూనె అప్లై చేయాలో తెలుసా? ముడతలు, మొటిమలు, నల్లటి వలయాలు, పిగ్మెంటేషన్ వంటి చర్మ సమస్యలు సౌందర్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా దెబ్బతీస్తాయి. ప్రతి ఒక్కరూ తమ చర్మం ఎల్లప్పుడూ మెరుస్తూ ఉండాలని కోరుకుంటారు. అంతేకాకుండా మొటిమలు, మచ్చల్లేని ముఖాన్ని కోరుకుంటారు. దీని కోసం మార్కెట్లో దొరికే అనేక ప్రొడక్ట్స్ వాడుతుంటారు. అయితే సహజమైన పద్ధతిలో ముఖాన్ని అందంగా మార్చుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఆయుర్వేదంలో ఇందుకోసం ప్రత్యేక పద్ధతి ఉంది. ఈ పద్ధతే నాభి చుట్టూ నూనె అప్లై చేయడం. ఈ విషయంపై న్యూట్రిషనిస్ట్ శ్వేతా షా ఇన్‌స్టాగ్రామ్ వీడియో షేర్ చేశారు. ఇందులో ఏ నూనె దేని కోసమో అప్లై చేయాలో చెప్పారు. అందులో ముఖ అందం కోసం కూడా ఉంది. ఈ పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఆయుర్వేదంలో నాభి శరీరానికి కేంద్ర బిందువుగా పరిగణిస్తారు. నాభిలో సరైన నూనెను పూయడం వల్ల శరీరాన్ని లోపలి నుంచి పోషించడమే కాకుండా చర్మానికి మెరుపు ఇస్తుంది. సెలబ్రిటీ న్యూట్రిషనిస్ట్ శ్వేతా షా తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఒక వీడియోను షేర్ చేశారు. ఈ వీడియోలో నాభి శరీరంలోని ఒక భాగం మాత్రమే కాదు దాదాపు 72,000 శక్తి నరాలతో అనుసంధానించబడిన ఒక ప్రత్యేక మర్మ బిందువు అని ఆమె వివరించారు. సరైన నూనెను ఉపయోగించడం ద్వారా చర్మ సమస్యలను నయం చేయడమే కాకుండా.. మొత్తం శరీరాన్ని సమతుల్యం చేసుకోవచ్చు. మొటిమలు, మచ్చల సమస్యతో బాధపడుతుంటే వేప నూనె మంచి ఆప్షన్ అని న్యూట్రిషనిస్ట్ శ్వేతా షా చెప్పారు. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, డీటాక్సిఫైయింగ్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. నాభిలో వేప నూనె వేసి మసాజ్ చేస్తే మొటిమల సమస్య తగ్గుతుందని ఆమె చెప్పారు. అదే సమయంలో.. పొడి చర్మంతో బాధపడుతుంటే కొబ్బరి నూనె నాభి చుట్టూ అప్లై చేయడం మంచి ఆప్షన్ చెబుతున్నారు. నూనె చర్మాన్ని తేమగా ఉంచి పొడిబారకుండా చేస్తుంది. సహజమైన మెరుపు కోసం బాదం నూనెను నాభిలో అప్లై చేయాలని చెప్పారు. బాదం నూనెలో విటమిన్ E ఉంటుంది. ఇది చర్మాన్ని లోతుగా పోషిస్తుంది. ముఖం మెరిసేలా చేస్తుంది.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Sama Praneeth Reddy Wins Balapur Ganesh Laddu for Rs.39 Lakh



Hyderabad: The much-awaited Balapur Ganesh laddu auction is going to start soon, with nine new members registering to participate in this year's auction. Urban Group Pranith Reddy of Vanasthalipuram won the Balapur Ganesh laddu for Rs. 39 Lakh.

## Asian Games 2026: India Wins Silver in Men's 50m Rifle 3P Team Event



Aichi-Nagoya: The Indian shooting trio of Rudrankksh Patil, Aishwary Pratap Tomar and Niraj Kumar secured India a silver medal in the men's 50m rifle 3 positions team event at the ongoing Asian Games in Aichi-Nagoya on Friday. India registered a final score of 1762-94x, falling short of gold medalists China (1766-95x). The bronze medal went to South Korea (1751-87x). After winning the gold medal at the event in the 2022 Asian Games, India lost their title to China.

This is India's 18th medal at the ongoing Asian Games, having won one gold, adding an eighth silver to the tally, India has also won nine bronze medals. Aishwary (589-34x) stood third in the individual standings, while Niraj stood at fourth with a score of 588-34x. Both have qualified for the men's 50m rifle 3 positions individual final. Rudrankksh, who stood at ninth spot with a score of 585-26x, could not make it to the finals.

Meanwhile, India has also guaranteed itself two medals in racquet sports. Indian squash players Joshna Chinappa and Velavan Senthilkumar advanced to the mixed doubles semifinals at the Asian Games, assuring India of at least a bronze medal in the event. The Indian pair defeated their Filipino opponents 11-3, 11-5 in the quarterfinals to book their place in the last four. For 40-year-old Chinappa, the medal comes 16 years after she won her first Asian Games medal. She has now added another podium finish to her distinguished continental record alongside Senthilkumar.

Chinappa and Senthilkumar will face Hong Kong's Lee Ka Yi and Tang Ming Hong in the semifinals on Saturday. India also assured itself of a table tennis medal at the Asian Games after the mixed doubles pair of Diya Chitale and Manush Shah stormed into the semifinals with a stunning victory over Hong Kong's world No. 4 duo Wong Chun Ting and Doo Hoi Kem. The Indian pair, ranked eighth in the world, defeated the Hong Kong combination 3-1. (11-6, 13-15, 11-9, 11-5) in the quarterfinals to confirm at least a bronze medal for the country. Chitale Shah produced a dominant display against the experienced Hong Kong pair, who are multiple-time World Championship medallists, with their latest podium. finish coming at the 2025 World Championships. With this win, India will now compete in the mixed doubles semifinals, where they face a formidable Chinese pair of Wang Chuqin and Sun Yingsha. The medal marks India's second-ever table tennis mixed doubles medal at the Asian Games. The first came through Sharath Kamal and Manika Batra, who won bronze the 2018 Asian Games in Jakarta.

## School Textbooks Revised To Erase Gender Stereotypes: Lokesh



New Delhi: School textbooks in Andhra Pradesh have been revised to remove gender stereotypes and instil respect for women from an early age, according to the state HRD Minister, Nara Lokesh. The minister made the comments on Thursday during a fireside chat organised by the Public Affairs Forum of India (PAFI) in Delhi and outlined the state's ongoing reforms in school and higher education, with a strong focus on value-based education, gender sensitivity, technology-enabled learning, curriculum reform and industry-linked skilling.

He said Andhra Pradesh is examining which courses, majors, and minors are offered, whether they remain relevant, and how closely curricula align with market requirements. "Textbooks for Classes 1 and 2 earlier depicted household chores as being performed entirely by women. The state has changed this approach so that 50 per cent of the household chores shown are performed by men and 50 per cent by women, aiming to avoid gender stereotyping from the first grade itself," he said.

Lokesh, who is also Andhra Pradesh's IT Minister, said that Saturday is observed as a "No Bag Day" in schools, providing an opportunity for value-based and practical learning. "Activities include lessons on managing family budgets and agricultural budgets, field exposure visits and an introduction to Artificial Intelligence. Students are being introduced to both the positive and negative sides of AI so they can understand the technology and use it effectively in their chosen fields," he noted.

On curriculum reform, Lokesh said the state has already undertaken two rounds of curriculum improvement. He stressed that curriculum transformation cannot happen overnight and must instead be reformed incrementally and systematically, with grade-wise improvements and continuous additions. He also outlined his long-term goal of "gamifying" classrooms through technology. Under the proposed approach, after every 45-minute class, students would watch a 60- or 90-second video summarising the lesson, followed by four to five questions. Using clicker technology, students would participate in answering questions, turning the classroom into a more interactive learning environment.

"The objective is to shift students from being passive learners to active learners. The learning data would feed into the state's Learning Management System (LMS), enabling the system to identify individual learning gaps and provide prescriptive homework and targeted learning content," he said. Lokesh cited the example of a student who may be strong in mathematics but weak in a particular concept such as probability. "The system would identify the specific gap and provide additional homework and learning material through the LEAP app, which is accessible to parents and teachers as well. This would allow students to clearly understand the areas where they need improvement," he said.

## Police Record Statements Of 20 In IIT Bombay Student Death Case



Police have recorded the statements of 20 individuals, including students and staff members, in connection with the alleged suicide of IIT Bombay student Sahil Wakode, officials said on Friday.Efforts are also being made to access call logs and messages from his phone, they said. According to preliminary details, 22-year-old Sahil, a student in the Department of Energy Science and Engineering, went straight to his hostel room after leaving the examination hall on September 18. When he did not emerge from his room by around 7 pm, the door was opened and he was found dead inside. Among the 20 persons questioned are students who were present in the examination hall alongside Sahil, as well as invigilators and various administrative officials from the premier institute. Investigators said Sahil's mobile phone was secured with a pattern lock, limiting immediate access to call logs and messages, though several missed call notifications were visible on the display screen. Forensic efforts to access the device are underway, they said.

IIT Bombay faculty member Suryanarayan Doolla, named in the FIR which alleges abetment to suicide on grounds of caste discrimination, has been sent on leave to facilitate an impartial probe into the case. Sahil's parents Ravindra and Sonali Wakode began a hunger strike at Azad Maidan in Mumbai on Thursday, alleging that their son repeatedly faced caste discrimination at the institute and demanding action against his 'tormentors'. Meanwhile, IIT B has apologised twice over its communication that had indicated that Sahil died by suicide hours after allegedly being caught using ChatGPT in an exam. Some TV channels aired CCTV footage from the examination hall that captured Sahil's movements before a professor approached him and led him away from the hall after he was allegedly caught copying. However, there was no word from the police on this issue. Police officials said they are using CCTV footage and the statements recorded so far to reconstruct the exact sequence of events leading up to the tragedy. Further investigation into the matter is ongoing, they added.

## Ram Charan Hails His Father, Calls His Journey Inspiring



Megastar Chiranjeevi has completed 48 years in the film industry, marking the milestone with an emotional note of gratitude to the producers, directors, actors, technicians and, most importantly, his fans who have been part of his remarkable journey. Chiranjeevi took to social media to reflect on his career, which began on September 22, 1978. Recalling the many roles he has played, the successes he has witnessed, and the honours he has received, the veteran actor expressed gratitude to everyone who contributed to his journey.

He also highlighted the love and affection he has received from audiences over the decades, saying that the place his fans have given him in their hearts is more valuable than any award or honour. Following his post, his son and actor Ram Charan shared an emotional message celebrating his father's achievement. "48 years since you began your journey in cinema, Nanna. Every day, we think of that day that changed everything for you and our family. I am grateful for everything you have done and to the audience for the constant love and support they have given you. Your journey will always inspire us. And now, I'm looking forward to that day when we celebrate the milestone of 50 incredible years in cinema," Ram Charan wrote. Chiranjeevi's journey began with Punadhirallu in 1978, and over the decades, he has established himself as one of Telugu cinema's most prominent stars. His 48-year milestone has prompted tributes from fans and members of the film fraternity. With two years left to complete five decades in cinema, Ram Charan's message reflects the family's anticipation of another major milestone in Chiranjeevi's illustrious career.

## Explosion Near The Acropolis Injures 2 And Collapses A Building



Athens: A powerful blast shook the Greek capital's tourist district of Plaka, near the ancient Acropolis, on Friday morning, causing a building to collapse and injuring at least two people who had to be rescued from an adjacent building, authorities said. The fire department said the explosion occurred in an old two-story building in the Plaka district, the historic part of Athens that lies at the foot of the Acropolis hill, Greece's most visited ancient monument. The building collapsed, while neighbouring buildings were also damaged.

Firefighters rescued two women from an adjacent building, with police saying both were being transported to a hospital. Local media said a passer-by was also slightly injured by the blast. Police cordoned off the area, while the fire department said rescue crews were checking whether any more people might be trapped. Video footage from the scene showed rubble strewn across the street, with parked cars smashed by falling debris. The cause of the explosion was not immediately clear, but local media said a gas leak was suspected.

### Asian Games 2026: Boxer Sachin One Win Away From Medal, Moves To 60kg QF

Nishio: India's Sachin Siwach moved to the men's 60kg quarterfinals with a scrappy win over Jordan's Mohammad Adnan Abu Jajeh at the Asian Games here on Friday. Sachin, who received a first-round bye, started aggressively, landing a series of combinations, but the bout soon turned into a tactical affair, with both boxers relying on counter-attacks. The Indian's cleaner work earned him the round on three cards. The second round followed a similar pattern, with the two boxers cancelling out each other's attacks and waiting for openings. Jajeh, needing to make up ground, began pressing forward and attacking, giving Sachin opportunities to counter with sharp left-right combinations. The Commonwealth Games gold medallist again edged the round 4-1. Desperate to turn the bout around, Jajeh came out all guns blazing in the final round, throwing punches in numbers, while Sachin stood his ground and traded blows.

# కరప మండలంలో ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించి న ఎమ్మెల్యే పంతం నానాజీ!



కరప (జిఎస్ బి వార్త) : 'అర్నబ్' తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల తో కరప మండలం వాకాడ, వేళంగి, కూరాడ, వేములవాడ గ్రామాల పరిధిలో ముంపుకు గురైన పంట పొలాలను శుక్రవారం ఇరిగేషన్ కాలువలను అధికార యంత్రాంగంతో కలిసి క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే పంతం నానాజీ బాధిత రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వరద నీరు సాఫీగా సాగిపోయేందుకు కాలువల వద్ద జేసీబీ యంత్రాలతో ముమ్మరంగా సాగుతున్న పనులను ఎమ్మెల్యే పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే నీటి సంఘం అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు ఎప్పటికప్పుడు కాలువలు, పంట పొలాలను పర్యవేక్షిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆకుల సరస్వతి, ఎంపీడీఓ జె శ్రీనివాస్, ఎంఏవో ఇమ్మిడిశెట్టి సత్య, కూటమి నాయకులు ఏఎంసీ చైర్మన్ ముద్రగడ రమేష్, సొసైటీ అధ్యక్షులు దూడల నారాయుడు, సైనవరపు భవానీ శంకర్, బండారు మురళి, భోగిరెడ్డి కొండబాబు, ఆకుల శ్రీనివాస్, శ్రీ పంపన హరిబాబు, పైడికొండల ప్రసాద్, మీసాల రాంబాబు, యాళ్ల పండు, పెంకే సోమరాజు, సంబంధిత శాఖల అధికారులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కరప లో వారహి ఆలయం అప్పగించాలని ర్యాలీ, ఆందోళన



కరప (జిఎస్ బి వార్త) కరప మండలం వారాహి ఆలయం దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడంతో యధావిధిగా తమకు అప్పగించాలని చిక్కాల దొరబాబు మహిళలతో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కరప మండలం కోరిపల్లి గ్రామానికి చెందిన కాశీవారహీ అమ్మవారి ఆలయం భక్తులు తో నిత్యం పూజలు చేపడుతున్నారు.గత ఆరు నెలల 15 రోజులు క్రితం నిర్మించగా ఇప్పటివరకు ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబు ఆధ్వర్యంలో అమ్మవారి పూజలు నిర్వహించారు. శుక్రవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కుంకుమార్చనలు నిర్వహిస్తున్న సందర్భంగా అక్కడికి చేరుకున్న ఆర్ ఎస్ ఎస్ హిందూ ధర్మ రక్షణ నాయకులు గవరయ్య రాజు ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొని కరప తహసీల్దార్ కార్యాలయం వరకు మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడి ఆలయం ఒక క్రిస్టియన్ పిర్యాదు తో దేవాదాయ శాఖ గుడిని స్వాధీనం చేసుకోవడం తో ఆందోళన చేపట్టామాని తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ సిఐ చైతన్య కృష్ణ కరప ఎస్సై టి సునీత వివిధ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని బందోబస్తు భారీగా ఏర్పాటు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా తహసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ ఈ విషయం జిల్లా కలెక్టర్ కు అందిస్తామని, దేవదాయ శాఖ అధికారులకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో భద్రం, మహిళలు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటన



అనపర్తి సెప్టెంబర్ 25 (జి ఎస్ బి వార్త ) తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో బోది కాలువకు వరద పోటెత్తడంతో అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామంలో నీట మునిగిన ప్రాంతాలలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పర్యటించారు. వరద బాధితులకు పరామర్శించిన ఎమ్మెల్యే వరద బాధితులకు భోజన, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. జలదిగ్బంధంలో చిక్కుకున్న వెంకట రత్నాపురం, కొత్తూరు గ్రామాలు పర్యటించారు.

# తూరంగిలో కాలువ పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పంతం నానాజీ...



కాకినాడ రూరల్ , (జిఎస్ బి వార్త ) అర్నబ్' తుఫాను కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాకినాడ రూరల్ మండలం, తూరంగి వెలమల తూరంగి వద్ద ఇరిగేషన్ కాలువలో గుర్రపుడెక్క, చెత్త పేరుకుపోయి వర్షపు నీరు కిందికి దిగకపోవడంతో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాలతో ముమ్మరంగా జరుగుతున్న గుర్రపుడెక్క తొలగింపు కాలువ పూడికతీత పనులను శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించి అధికార యంత్రాంగంతో కలిసి క్షేత్రస్థాయిలో సమస్య తెలియసుకున్నారు..

వరద నీరు వేగంగా కిందికి దిగిపోయి పరిసర ప్రాంత ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నీటి సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి గోవింద రాజులు మరియు సింగం సుబ్బారావు, పితాని శివ తేజ, వల్లూరి రాజా, గరగ రామ్, సత్యనారాయణ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద భారీ పోలీసు బందోబస్తు -- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన.



కాకినాడ సిటీ సెప్టెంబర్ 25 జి ఎస్ బి వార్త :జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రహదారులపైకి చేరుతున్న వరద నీటి వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలు జరగకుండా పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వాగులు, వరద నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గొల్లప్రోలు ఎస్ఐ ఎన్ రామకృష్ణ రహదారులపై నీరు చేరిన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అదేవిధంగా పెద్దాపురం ఇన్స్పెక్టర్ వై.ఆర్.కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో చెరువులు, వాగుల వద్దకు పిల్లలు వెళ్లకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లిన వారికి హెచ్చరికలు జారీ చేయడంతో పాటు కౌన్సెలింగ్ నిర్వహించారు. అలాగే సామర్లకోట ఇన్స్పెక్టర్ ఎ కృష్ణ భగవాన్, ఎస్సై రాజా మరియు సిబ్బందితో కలిసి నీటి ఉధృతి అధికంగా ఉన్న ప్రాంతాల్లో బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు. రహదారులపై ప్రవహిస్తున్న వరద నీటి వద్ద పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తూ ప్రజల రాకపోకలను పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, వాగులు, చెరువులు మరియు వరద నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా పోలీసులకు సహకరించాలని, ముఖ్యంగా చిన్నపిల్లలను ఈత కోసం బయటికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ కోరారు.

# వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల..



కోరుకొండ సెప్టెంబర్ 25 (జి ఎస్ బి వార్త) ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు, ఎగువ ప్రాంతాలలో నీ వరద కారణంగా ముంపుకు గురైన ప్రాంతంలో పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించిన ఆయన, వరద ప్రభావానికి గురైన బాధితులను నేరుగా కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ముంపు వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపుతాం. బాధితులకు తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు మరియు నిత్యావసర వస్తువులు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది," అని తెలిపారు. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో నీటిని వెంటనే తొలగించేందుకు పంపింగ్ ఏర్పాట్లు చేయాలని, మురుగునీటి వల్ల వ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, బాధితులకు ప్రభుత్వం నుండి రావలసిన పరిహారం మరియు సహాయం త్వరలోనే అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో అడపా శ్రీనివాస్, అడ్డాల శ్రీనివాస్, తన్నీరు తాతాజీ, కర్రీ దొరబాబు, తాసిల్దార్ సునీత, ఎంపీడీవో అశోక్ కుమార్ జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఏవో అశోక్



కాజులూరు (జి ఎస్ బి వార్త ) సెప్టెంబర్ 25, : అర్నబ్ తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాజలూరు మండలంలో వరి పంట దెబ్బతిన్న తీరుపై మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ ప్రాథమిక నివేదికను వెల్లడించారు. మండలంలో సుమారు 1000 ఎకరాల్లో వరి పొలాల్లో వరద నీరు నిలిచిపోయినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా గుర్తించింది.? మండల వ్యవసాయ అధికారి వి. అశోక్, గ్రామ వ్యవసాయ సహాయకులతో కలిసి శీలా, శ్రీలంక, కాజలూరు, మంజేరు, పల్లిపాలెం తదితర గ్రామాల్లో పర్యటించి పంట పరిస్థితిని పరిశీలించారు.వ్యవసాయ శాఖ జారీ చేసినటువంటి సూచనలను అనుసరించి పొలాల్లో నిలిచిన నీటిని వీలైనంత త్వరగా అంతర్గత కాల్వల ద్వారా బయటకు పంపాలి. ఎక్కువ నీరు నిలిచిన ప్రాంతాల్లో మోటార్లను ఉపయోగించి తొలగించాలి.?నీరు పూర్తిగా తగ్గిన తరువాత మాగుడు, మానిపండు తెగుళ్ల వ్యాప్తిని నివారించడానికి ఎకరాకు 200 మి.లీ. (ఎశ్రీ) ప్రోపికొనజోల్ మందును పిచికారీ చేయాలి. వర్షాలు తగ్గిన తర్వాత బ్యాక్టీరియా ఎండుఆకు తెగులు కనిపిస్తే, లీటర్ నీటికి 1 గ్రాము ప్లాంటోమైసిన్ తో పాటు 2 గ్రాముల కోసైడ్ కలిపి పిచికారీ చేయాలి. తక్కువ సమయంలో విస్తృతంగా మందు పిచికారీ చేయడానికి అవసరమైన చోట్ల డ్రోన్లను వినియోగించుకోవాలి. పంటలను కాపాడుకునేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలను తూచా తప్పకుండా పాటించాలని మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ వేదిక: ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




కాకినాడ సిటీ సెప్టెంబర్ 25 జి ఎస్ బి వార్త : ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం జగన్నాథపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ఈ ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బాధితులు ఇచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులతో మాట్లాడి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే (చీణూ) కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ విగ్రహాల నిమజ్జనోత్సవం: కాకినాడలో వైభవంగా సాగిన శోభాయాత్ర



కాకినాడ సిటీ సెప్టెంబర్ 25 జి ఎస్ బి వార్త : నవరాత్రుల పాటు విశేష పూజలందుకున్న గణనాథుల నిమజ్జనోత్సవ కార్యక్రమం కాకినాడ నగర, గ్రామీణ పరిధిలో అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 7 గంటల నుంచే కాకినాడ రూరల్ సూర్యారావుపేట, జగన్నాథపురం రెండు బ్రిడ్జిల నడుమ ఉన్న వినాయక సాగర్ వద్దకు లంబోదరుని ప్రతిమలు శోభాయాత్రగా తరలివచ్చాయి. భక్తుల జయజయధ్వానాలు, డప్పు వాయిద్యాల నడుమ నిమజ్జన ఘట్టాలు నేత్రపర్వంగా సాగాయి. గత 38 ఏళ్లుగా నగరంలో, 12 ఏళ్లుగా రూరల్ పరిధిలో నిమజ్జనోత్సవాలు నిర్వహిస్తున్న నగర గణేష్ ఉత్సవ సమితి, ఈ ఏడాది విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఏపీ గణేష్ ఉత్సవ సమితి అనుబంధంగా పనిచేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రెండు సంస్థల సంయుక్త నిర్వహణలో జిల్లావ్యాప్తంగా నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. గత తొమ్మిది రోజులుగా నేతలు జిల్లాలోని పలు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించగా, నిమజ్జనం సందర్భంగా భక్తులకు భారీగా అన్నప్రసాద వితరణ చేపట్టారు.

?మధ్యాహ్నం 4 గంటల సమయానికి కాకినాడ రూరల్ నుంచి సుమారు 200, అర్బన్ ప్రాంతం నుంచి 120కి పైగా భారీ విగ్రహాలు వినాయక సాగర్‌కు చేరుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు 8,000 నుంచి 10,000 వరకు పెద్ద విగ్రహాలు వివిధ జలాశయాల్లో నిమజ్జనం కానున్నట్లు ఏపీ గణేష్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీ బి.ఎస్. సీతాపతి రావు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సచ్చిదానంద్, ఎస్పీ బిందు మాధవ్, కాకినాడ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేశారని కొనియాడారు. రాత్రి పొద్దుపోయే వరకు నిమజ్జన కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని వెల్లడించారు. ఈ ఉత్సవ పర్యవేక్షణ, నిర్వహణలో బీజేపీ సీనియర్ నేత ఎనిమిరెడ్డి మాలకొండయ్య, వీహెచ్‌పీ నేత కంచుమర్తి పెద్ద అప్పాజీ, దువ్వూరి సుబ్రహ్మణ్యం, ఆర్. వెంకటేశ్వరరావు, గీసాల శ్రీనివాసరావు, తుమ్మలపల్లి నాని, కుండల సాయి కుమార్ యాదవ్, దాట్ల సాహితీవర్మ, బి. రామకృష్ణ, యార్లగడ్డ రామ కుమార్, చోడిశెట్టి రమేష్, మారే బుజ్జి, కవికొండల భీమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను, వరద ముంపు నేపథ్యంలో చేపట్టాల్సిన సహాయక చర్యలపై సిబ్బందికి దిశా నిర్దేశనం చేసిన జాయింట్ కలెక్టర్ నైడియా దేవి..



అమలాపురం సెప్టెంబర్ 25 ( జీఎస్ బి వార్త) లిజిల్లాలో గత మూడు రోజులు కురిసిన భారీ వర్షాల ప్రభావంతో రాబోయే వరద ముంపు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం పూర్తిగా సన్నద్ధతతో వ్యవహరించి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైడియా దేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమలాపురం కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ నైడియా దేవి.. జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు , ఎంపీడీవోలు ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే మండలాల్లో ప్రస్తుత పరిస్థితిని ఆయా మండలాల అధికారులతో మాట్లాడి వివరాల ఆరా తీశారు. వరద ముంపుకు లోనయ్యే లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తుఫాను పునరావాస కేంద్రాలు ఏర్పాటు, వైద్య శిబిరాలు నిర్వహణ, తాగునీరు, విద్యుత్ సదుపాయాలకు అంతరాయం లేకుండా చూడడం వంటి అంశాలపై ఈ సందర్భంగా జేసీ.. క్షేత్రస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జేసీ నైడియా దేవి మాట్లాడుతూ.. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షాలు తగ్గినప్పటికీ వరద ముంపు పొంచి ఉన్న నేపథ్యంలో వరద ముంపును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా అధికారయంత్రాంగం పూర్తి సన్నద్ధతో ఉండాలని జేసీ స్పష్టం చేశారు. ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని జేసీ తెలిపారు.

# సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి , వ్యాయామం చేయాలి డాక్టర్ చప్పిడి



కాకినాడ, (జిఎస్ బి వార్త ) సి పి ఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సహకోసాధికారి రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు అలై మంజుల ఆధ్వర్యంలో ఉచిత సిపిఆర్ అవగాహన సదస్సు, ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ సిపిఆర్ అనేది కార్డియో పలమనరి రెసిస్ స్టేషన్ అని అంటారు అయితే ముఖ్యంగా ఏదైనా ఎక్కడైనా రోగి స్పృహ కోల్పోయినప్పుడు ఊపిరి ఆడకపోయినప్పుడు అటువంటి పరిస్థితుల్లో మనం ఈ చాతి పై భాగంలో అదుము తూ ఒక 20 నిమిషాలు 25 నిమిషాల పాటు ఈ ప్రక్రియ కొనసాగిస్తూ మధ్య మధ్యలో నోటితో ఊపిరిని అందించే ప్రక్రియను ఈ సి పి ఆర్ అంటారు. అలాగే వెంటనే ఈ ప్రక్రియ మొదలుపెట్టే ముందే మనం 108కి ఎమర్జెన్సీ అంబులెన్స్ సర్వీసెస్ కి ఫోన్ చేసి చెప్పాల్సి ఉంటుంది ఈ విధంగా చేయడం వల్ల పదిమందిలో కనీసం ఒకటే రెండు ప్రాణాలైనా మనం కాపాడు కలిగిన వారు అవుతాము అంచేత ప్రతి ఒక్కరు ఈ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉంటే మనం ఎక్కడైనా బయటకు వెళ్ళినప్పుడు. ప్రతి ఒక్కరికి తెలియటం వల్ల ఎందుకంటే ఎక్కడ దారిలో యాక్సిడెంట్లు అయితే మనకు తెలియదు అక్కడ నిష్ణాతుల ఎవరు కూడా ఉ ండరు కాబట్టి ప్రతి ఒక్కరు అవగాహన ఉంటే ఇది దీని వల్ల మనం తోటి వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన వారము అవుతామని ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు చెప్పారు అలాగే సుమారు 45 మందికి మధుమేహ పరీక్షలు ఉచితంగా చేయడం కూడా జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు మంజుల మరియు వరలక్ష్మి నాగమణి సుమంత్ క్లబ్ కోశాధికారి కొత్త శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను బాధిత కుటుంబాలకు కిరాణా సరుకులు అందజేత



సామర్లకోట, సెప్టెంబర్ 25, జి ఎస్ బి వార్త : గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కూర్చున్న వర్షాల కారణంగా ముగ్గులకు గురైన కాలనీల ప్రజలకు వైసీపీ పట్టణ అధ్యక్షులు పాగా సురేష్ కుమార్ కిరాణా సరుకులను శుక్రవారం అందజేశారు. జగనన్న కాలనీ తో పాటు వర్షపు నీటి మునిగిన పలు ప్రాంతాలను ఆయన సందర్శించి ఒక్క కుటుంబానికి సుమారు వెయ్యి రూపాయలు విలువచేసే కిరాణా సరుకుల కిట్టులను అందజేశారు. అవసరంలో ఉన్న వారిని ఆదుకునే విషయంలో సురేష్ కుమార్ అందించిన సేవలను పలువురు అభినందించారు.

# 27న రాష్ట్రస్థాయి కబడ్డీకి టీముల ఎంపిక



సామర్లకోట, సెప్టెంబర్ 25, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జూనియర్ బాలురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక కాకినాడ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 52వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ అంతర్-జిల్లా కబడ్డీ ఛాంపియన్‌షిప్లో పాల్గొనే కాకినాడ జిల్లా బాలురు, బాలికల జట్ల ఎంపిక ఈనెల 27న నిర్వహిస్తున్నట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు అక్టోబర్ 16 నుండి 18వ తేదీ వరకూ మార్కాపురం జిల్లాలో మార్కాపురం లో జరగనున్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే బాలురు గరిష్ట బరువు 75 కిలోలు ఉండి జనన తేదీ 04-11-2006 లేదా ఆ తర్వాత వయస్సు 20 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ ఉండాలన్నారు. అలాగే బాలికలు గరిష్ట బరువు 65 కిలోలు ఉండి జనన తేదీ 29-11-2006 లేదా ఆ తర్వాత వయస్సు 20 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ ఉండాలన్నారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు అర్హత కలిగిన కాకినాడ జిల్లా క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం, అవసరమైన క్రీడా పత్రాలతో కాకినాడ పి ఆర్ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు 9705753589 నంబర్ కు సంప్రదించాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.

# నీట్ పీజీ ప్రవేశ పరీక్షల్లో అనపర్తి విద్యార్థికి 274 వ ర్యాంకు



అనపర్తి సెప్టెంబర్ 25( జి.ఎస్.బి వార్త ) : దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షల్లో అనపర్తి గ్రామానికి చెందిన డాక్టర్ చిన్నం వెంకట అజయ్ కుమార్ రెడ్డి ఆల్ ఇండియా 274 ర్యాంక్ సాధించి రికార్డు సృష్టించారు. కృషి పట్టుదల ఉంటే జీవితంలో ఉన్నత లక్ష్యం సాధించవచ్చని అజయ్ కుమార్ రెడ్డి నిరూపించారు. అనపర్తి గ్రామానికి చెందిన చిన్నం గంగాధర్ రెడ్డి, లక్ష్మీ తులసి దంపతుల కుమారుడు అజయ్ కుమార్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా గ్రేట్ ఈస్ట్రన్ మెడికల్ కళాశాల నందు ఎం బి బి ఎస్ లో గోల్డ్ మెడల్ సాధించారు. వైద్య విద్యలో వివిధ విభాగాలలో నైపుణ్యత సాధించి ఆయా రంగాలలో ప్రతిభ కనబరిచి 13 బంగారు పతకాలు సాధించి స్ఫూర్తిగా నిలిచారు. దేశవ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది వైద్య విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి సోదరి లక్ష్మీ దీప్తి జిఎస్ఎల్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించారు. వైద్య విద్యలో అక్కా తమ్ముళ్లు రికార్డ్ సృష్టించడం విశేషం. తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని తన జీవితంలోని మర్చిపోలేనని అజయ్ కుమార్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు, నీట్ పీజీ ప్రవేశ పరీక్షల్లో రికార్డు స్థాయిలో ర్యాంకు సాధించి, మాతృభూమి అనపర్తికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన డాక్టర్ చిన్నం అజయ్ కుమార్ రెడ్డిని గ్రేట్ ఈస్ట్రన్ మెడికల్ కళాశాల చైర్మన్ బొల్లినేని భాస్కరరావు, జిఎస్ఎల్ మెడికల్ కళాశాల చైర్మన్ గన్ని భాస్కరరావు, భాష్యం విద్యా సంస్థల చైర్మన్, శాసన మండలి సభ్యులు రామకృష్ణారావు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి శేషారెడ్డి, ఐఎంఏ అనపర్తి శాఖ అధ్యక్ష కార్యదర్శులు తాడి రామగుర్రెడ్డి, నవీన్, ఎం .ఎన్ .ఆర్ .విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంతరెడ్డి, టి .ఎ .ఆర్ స్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి అప్పారెడ్డి తదితరులు అభినందించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జోనల్ మలేరియా అధికారి డాక్టర్ రామగుర్రెడ్డి



అనపర్తి సెప్టెంబర్ 25 ( జి.ఎస్.బి వార్త ) పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమలు ఇతర కీటకాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టవచ్చు అని జోనల్ మలేరియా అధికారి ( జోన్ 2) డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి అన్నారు. మండలం లోనిరామవరం, కుతుకులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన సందర్శించి వైద్యులు సిబ్బంది తో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించారు. ఫ్రైడే - డ్రై డే సందర్భంగా అనేక చోట్ల కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ పి . శ్రీనివాస్ రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ బిషప్, రామవరం వైద్యాధికారి డాక్టర్ మీనాక్షి, కుతుకులూరు వైద్యాధికారి డాక్టర్ సుబ్బారావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ రోజుకు చేరిన VRA ల సమ్మె

అమలాపురం సెప్టెంబర్ 25( జి ఎస్ బి వార్త) : వీఆర్ఏ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాలని కోరుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష 10 రోజుకు చేరుకుంది ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన వీఆర్ఏలు.




# గణపతి ఉత్సవాల్లో సేవా స్ఫూర్తి.. ఆముడా చైర్మన్ చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ



అమలాపురం సెప్టెంబర్ 25 ( జి ఎస్ బి వార్త )లిఅమలాపురంలో శ్రీ లక్ష్మి ఎలక్ట్రానిక్స్ అధినేత, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు దొమ్మేటి సాయిబాబు ఆధ్వర్యంలో శ్రీ విజయ గణపతి మహారాజ్ ఉత్సవాల్లో భాగంగా విశేష పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆముడ చైర్మన్ అల్లాడ స్వామినాయుడు పేదలు, వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. మూడు దశాబ్దాలుగా గణపతి ఉత్సవాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దొమ్మేటి సాయిబాబు సేవలను అభినందించారు. పేదలు, వితంతువులు, వృద్ధులకు చేయూత అందించడం గొప్ప మానవతా సేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ చింతలపూడి సత్తిబాబు, బోనం సత్తిబాబు ,అశెట్టి ఆదిబాబు , వాసంశెట్టి చినబాబు, వలవల శివరావు , నల్లా చిట్టిబాబు, దొమ్మేటి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# బీసీ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



అనపర్తి సెప్టెంబర్ 25 (జి ఎస్ బి వార్త ) కూటమి ప్రభుత్వ బిసి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 27న రాజమండ్రిలో నిర్వహించే బీసీ గర్జన మహాసభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో వెన్నుపోటు పార్టీ వంచనపై బీసీ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో బీసీ వర్గాల నేతలకు అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం కల్పిస్తూ బీసీ అభివృద్ధికి పాటుపడింది వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తే, నేడు కూటమి ప్రభుత్వం బీసీలను ఎంత దారుణంగా వంచన చేస్తుందో తెలియజేస్తూ బీసీల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు బీసీ గర్జన సభను నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కొండేటి భీమేష్, రాష్ట్ర పోలింగ్ బూత్ కమిటీ ఇన్చార్జ్ బొడ్డు ముత్యాలరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, పొలమూరు మాజీ ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, బండారు శ్రీను, కానూరి కృష్ణ, వాసంశెట్టి కోటేశ్వరరావు, చింతా రామారావు, కాదా శ్రీనివాసరావు, గుడాల మాచర్రావు, చిట్టూరి పుండరీ వాసు, చిట్టూరి ఏసు, అన్నవరం, ఎ. కన్నారావు, పెదపూడి మండల బీసీ సెల్ సమ్మంగి దుర్గాప్రసాద్, షేక్ బషీర్, గాజంగి వీరబాబు, వాసంశెట్టి శ్రీను, చొల్లంగి శ్రీను, కురుపూడి శ్రీను, కర్రి దాసు, వానపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


# బీసీ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

అనపర్తి సెప్టెంబర్ 25 (జి ఎస్ బి వార్త ) కూటమి ప్రభుత్వ బిసి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 27న రాజమండ్రిలో నిర్వహించే బీసీ గర్జన మహాసభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో వెన్నుపోటు పార్టీ వంచనపై బీసీ గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో బీసీ వర్గాల నేతలకు అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం కల్పిస్తూ బీసీ అభివృద్ధికి పాటుపడింది వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తే, నేడు కూటమి ప్రభుత్వం బీసీలను ఎంత దారుణంగా వంచన చేస్తుందో తెలియజేస్తూ బీసీల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు బీసీ గర్జన సభను నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కొండేటి భీమేష్, రాష్ట్ర పోలింగ్ బూత్ కమిటీ ఇన్చార్జ్ బొడ్డు ముత్యాలరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, పొలమూరు మాజీ ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, బండారు శ్రీను, కానూరి కృష్ణ, వాసంశెట్టి కోటేశ్వరరావు, చింతా రామారావు, కాదా శ్రీనివాసరావు, గుడాల మాచర్రావు, చిట్టూరి పుండరీ వాసు, చిట్టూరి ఏసు, అన్నవరం, ఎ. కన్నారావు, పెదపూడి మండల బీసీ సెల్ సమ్మంగి దుర్గాప్రసాద్, షేక్ బషీర్, గాజంగి వీరబాబు, వాసంశెట్టి శ్రీను, చొల్లంగి శ్రీను, కురుపూడి శ్రీను, కర్రి దాసు, వానపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


# అక్టోబర్ 1న పింఛన్ల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



అమలాపురం సెప్టెంబర్ 25 ( జి ఎస్ బి వార్త ) అక్టోబర్ 1వ తేదీన పింఛన్ల పంపిణీని సజావుగా, నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. సెప్టెంబర్ 2026 నెలకు సంబంధించిన పింఛన్ల పంపిణీ నిమిత్తం జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాలకు మొత్తం రూ. 83.35 కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 1వ తేదీ ఉదయం సంబంధిత బ్యాంకు శాఖల నుంచి అవసరమైన పింఛను నగదును ఉపసంహరించుకుని, మధ్యాహ్నం నుంచి లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేపట్టాలని అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాంకుల్లో నగదు అందుబాటులో ఉండేలా చర్యలు పింఛన్ల పంపిణీకి అవసరమైన నగదు అక్టోబర్ 1వ తేదీ ఉదయానికే సంబంధిత బ్యాంకు శాఖల్లో అందుబాటులో ఉండేలా అన్ని బ్యాంకు కంట్రోలర్లు, ఎల్‌డీఎంలకు ముందస్తు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ, వార్డు సచివాలయ సంక్షేమ కార్యదర్శులు సంబంధిత బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుని నగదు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పింఛనుదారులకు ముందస్తు సమాచారం అందించాలి ప్రతి పింఛనుదారునికి పంపిణీ తేదీ, సమయంపై ముందుగానే సమాచారం చేరేలా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పత్రికలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా కూడా ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు.

# కోటిపల్లి రమణబాబుకు సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి



అన్నవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ - 25 : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఉద్యోగులకు ఈనెల 17 తేదీన సీనియారిటీ ప్రాతిపదికన "సీనియర్ అసిస్టెంట్లుగా" పదోన్నతి కల్పిస్తూ దేవస్థానం ఈఓ ఎన్. ఎస్ చక్రధరరావు ఉత్తర్వులు జారీ చేసారు. కాగా శుక్రవారం మరొకరికి జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పించారు. దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగి కోటిపల్లి రమణబాబుకు సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పిస్తూ, ఈమేరకు ఈఓ చక్రధరరావు సీనియర్ అసిస్టెంట్ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ నల్లం సూర్య చక్రధరరావు మాట్లాడుతూ, పదోన్నతి పొందిన ఉద్యోగులు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించి స్వామివారి సేవలో లీనమవుతూ, భక్తుల సౌకర్యాల కల్పనకు నిరంతరం పాటుపడాలని సూచించారు. ఈసందర్భంగా పదోన్నతి పొందిన ఉద్యోగి ఈఓ కు ధన్యవాదములు తెలియజేసారు. దేవస్థానం అధికారులు, తోటి సిబ్బంది పదోన్నతి పొందిన రమణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వరద పరిస్థితులపై సమీక్షించిన ఎమ్మెల్యే బత్తుల ..



కోరుకొండ సెప్టెంబర్ 25 (జి.ఎస్.బి వార్త) : రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నియోజకవర్గంలోని వరద పరిస్థితులపై సమీక్షించారు. కోరుకొండ మండలానికి సంబంధించి కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో జనసైనికులతో పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా చర్యలు చేపట్టారు. యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు పూర్తిగా కాలనీలో నిరంతరం పర్యవేక్షించాలని అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణకు అంతరాయం లేకుండా లోతట్టు ప్రాంతాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ లేకుండా పరికరాలు ఉపయోగించి ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేయాలని సూచన చేశారు. ఈదురుగాలులు కారణంగా రహదారులకై కూలిన చెట్లను చాలా వరకు తొలగించారు, ఇంకా ఏమైనా ఉన్నాయేమో పరిశీలించాలని ఆదేశించారు.

విద్యుత్ సరఫరా, త్రాగునీరు సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి కోరుకొండ మండలం ఎంపీడీఓ, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ , హార్టీ కల్చర్, అగ్రికల్చర్, వెటర్నరీ అధికారులకు సూచనలు ప్రజల నుండి తుఫాన్ కు సంబంధించి అర్జీలు స్వీకరించి ఆయా గ్రామాల అధికారులను సంప్రదించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేసారు. కోరుకొండ మండలం ఎంపీడీఓ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి మన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రజలకు అందుబాటులో ఉంటూ భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గత మూడు రోజులగా వర్షాలు విపరీతంగా పడుతున్నాయో, ఒక పక్కన సంతోషం, రైతుల కళ్లల్లో ఆనందం ఒక పక్కన ఉంటే, మరో పక్కన రైతు సోదరులు భయపడుతున్న సందర్భం. మరో పక్క పాత కాలం నాటి ఇల్లు ఉన్నాయో, వాళ్లు కూడా భయాందోళనలకు గురవుతున్న పరిస్థితి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం వల్ల పంటలు లేక, తాగడానికి నీళ్లు లేక, బోర్లలో నీళ్లు ఇంకిపోయి అతలాకుతలం అయిపోతున్నటువంటి పరిస్థితుల్లో వరుణుడు వర్షించి, కనికరించి కరువు లేకుండా ప్రజలకు అందరికీ కూడా మంచి వర్షాలని ఇచ్చి చెరువులు, నదులు, వాగులు, వంకలు అన్నీ కూడా నిండుకుండలా కళకళలాడుతూ ఉన్నాయి. ఈ వర్షాలు ఎక్కువ అవ్వడం వల్ల వరదలు రావడం వల్ల ముఖ్యంగా శ్రీరంగపట్నం గ్రామంలో సుమారుగా ఒక 300 కుటుంబాల వరకు డ్రైనేజీ నీరు ముందుకు వెళ్లకపోవడం వల్ల, నీళ్లు కిందకి వెళ్లకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఎంఆర్ఓ నిన్ననే స్పందించి వాళ్లందరినీ కూడా పునరావాస కేంద్రాలకు తరలించి వాళ్లకు వంట చేసుకోవడానికి కావలసిన సరుకులన్నీ కూడా మన గౌరవ తహశీల్దార్ కూడా అందజేయడం జరిగింది. ఎంపీడీఓ కూడా పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. మునిగిపోయి ఊపిరి ఆడక ఇవన్నీ కూడా మేము పరిశీలించి ప్రభుత్వానికి తహశీల్దార్ నివేదిక కూడా పంపించి దాని ప్రకారం వాళ్లకి నష్టపరిహారం వచ్చేటట్టుగా కూడా ప్రయత్నం చేస్తాం. వర్షాలు తగ్గిన అనంతరం ఎక్కడెక్కడ నష్టాలు జరిగాయో పరిశీలించి ఆ నష్టపోయిన వాటికి నష్టపరిహారం వచ్చే విధంగా గౌరవ తహశీల్దార్ ప్రయత్నం చేస్తారు, నేను చేస్తాను, గౌరవ కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లి వాళ్లందరికీ న్యాయం చేస్తాం. వ్యవసాయంలో పంటలన్నీ కూడా మునిగిపోవడం జరిగాయి. కోరుకొండ మండలంలోనే 1200 ఎకరాల వరకు మునిగిపోయింది. నరసాపురం 120 ఎకరాలు, కోరుకొండలో 250 పొలాలు మునిగిపోతాయి అనేది చూసి వాటిని కూడా

ఈ కార్యక్రమంలో అడపా శ్రీనివాస్, మండల జనసేన అధ్యక్షుడు అడ్డాల శ్రీనువాస్, వేగిశెట్టి రాజు, కర్రీ దొరబాబు ముక్క రాంబాబు, తాసిల్దార్ సునీత, ఎంపీడీవో అశోక్ కుమార్, వివిధ శాఖల అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# లాభాల బాటలో కోరుకొండ పిఎసిఎస్..



కోరుకొండ సెప్టెంబర్ 25 (జి.ఎస్.బి వార్త) : కోరుకొండ ప్రాథమిక రైతు సహకార సంఘం లాభాల బాటలో నడుస్తున్నదని త్రీ మెన్ కమిటీ చైర్మన్ బత్తుల గోపాలకృష్ణ తెలిపారు. కోరుకొండ రైతు సహకార సంఘం మహాజన సభ శుక్రవారం జరిగింది. ఈ సభలో సంఘము యొక్క ఆర్థిక లావాదేవీలు రైతులకు అందిస్తున్న సేవలను చైర్మన్ గోపాలకృష్ణ వివరించారు. తమ సంగం త్వరలో రైతులకు డివిడెండ్ కూడా అందజేస్తుందన్నారు. కేంద్ర బ్యాంకు (డిసిసిబి) నుండి సుమారు ఒక కోటి 40 లక్షల రూపాయలు షేర్ క్యాపిటల్ రావలసి ఉన్నది అన్నారు. ఈ మొత్తం వస్తే సంఘం మరింత బలోపేతం అవుతుంది అన్నారు. ఎరువుల అమ్మకం ద్వారా 25 వేలు, విత్తనాలు అమ్ముకుందారా 60 వేల రూపాయలు సంఘానికి లాభం వచ్చిందన్నారు. ఫిక్స్ డిపాజిట్లు ఒక కోటి 80 లక్షల రూపాయలు వరకు ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఆకుల వెంకటరమణ, సుధాకర్ వర్మ, సూర్యచంద్రం, వీరయ్య దొర, రవికుమార్ రైతులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ తో ప్రజాసమస్యల పరిష్కారం: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట సెప్టెంబర్ 25జి ఎస్ బి వార్త : ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని క్యాంప్ ఆఫీసులో శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పెన్షన్లు, హౌసింగ్ లోన్లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. గోకవరం మండలం గుమ్మలదొడ్డి గ్రామానికి చెందిన ఆడారి ఆదిలక్ష్మి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు వైద్యం చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. సంబంధించిన ఫైల్స్ ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తీసుకొని వెళ్లడం జరుగుతుంది అన్నారు. కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మిగిలిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఏపీ స్టేట్‌ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, రేఖ బుల్లి రాజు, పాండ్రంగి రాంబాబు, రాయి సాయి, మారిశెట్టి రాధా, సాంబత్తుల చంద్రశేఖర్, జనసేన ఎంపీటీసీ దొడ్డ శ్రీను, వేగి సత్తిబాబు, పోట్రు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.